
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
సంపాదకులు :
23
యమునా నది పుష్కరాలు
జూన్ 2 నుండి 13 వరకు
బ్రాహ్మణ వధూవరులకు అద్భుత అవకాశం !
యజ్ఞోపవీతంలోని " వివాహ బంధం " లో వధూవరులు
రిజిస్టర్ చేసుకుని నూతన దంపతులు కండి. వివరాలకు : 99662 50595

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com



Cell : 9966250595
9440458966



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

DARPAN ID : AP/2025/88311 రి.నెం. 48/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, మార్కాపురం జిల్లా.

శ్రీ వారణాశ్యామ విశ్వనాథం । గయాయాం విష్ణుపాదం । ప్రయాగే సప్త లక్షణం ।
గోసమేతం శ్రీ గిరి । త్రిపురాంతకం పూర్ణం । దక్షిణ ద్వారమేవచ ॥

## భూరి విరాళ దాతలకు / రూము దాతలకు అద్భుత అవకాశం !

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రమునకు విరాళాలు ఇచ్చే దాతలకు
**ఆదాయపు పన్ను (80 జి) మినహాయింపు** కలదు. దాతలు వినియోగించుకోగలరు.

భావం : కాశీలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.
మీ పెళ్లి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదీన జరుగును.

సత్రములో అన్నదాన సత్రమునందు నూతనముగా భోజన హాలు నిర్మాణం జరుగుచున్నది. దాతలు ముందుకు వచ్చిన ముగ్గురికి అవకాశం కలదు. ఒక్కరికి 5,00,000/- లు. విరాళ దాతలు వారి పేరు, ఫోటో హాల్‌లో ఉంచబడును.

ఒక్కరోజు శాశ్వత అన్నదానము రూ. 3,116/-
5 రోజుల అన్నదానానికి రూ. 15,116/-
10 రోజుల అన్నదానానికి రూ. 28,116/-
365 రోజుల అన్నదానానికి రూ. 60,116/- (శాశ్వతంగా)

Bank of Baroda : A/c. No. 41750100010473 IFS Code : BARB0MARKAP
అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 /
IFS Code SBIN0012918 జమ చేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.
SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.
Google Pay (Taz App) లేక Phone Pay ద్వారా 99662 50595 కు పంపవచ్చు
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, మార్కాపురం జిల్లా.

## పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శప్రాయుడై ఉండాలని,అప్పుడూ సమాజం బాగుంటుద ని "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి,తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈ పత్రిక కృషి చేస్తుంది ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

ప్రారంభం: అక్టోబర్-2004



# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్ : 9966250595,



**గాయత్రీ మంత్రం**
ఓం భూర్భువ స్సువః। ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥

Website : www.yagnopaveetham.com email : yagnopaveetham@gmail.com

సంపుటి : 23 జూన్: 2026 సంచిక : 3

### -: ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు : -

1. దేశభక్తి 2. హింద 3. ఆస్తికత్వం
4. సదాచారాల సంరక్షణ 5. వేదాల పరిరక్షణ 6. శీలత

ఇత్యాది గుణాలు కలిగి,సంఘంలో ఆదర్శప్రాయుడై ఉండాలని **"యజ్ఞోపవీతం" పత్రిక అభిలషిస్తుంది.**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు:-

వార్షిక చందా రు. 300/-
3సం॥లకు రు. 850/-
5సం॥లకు రు. 1400/-
జీవితచందా రు. 3,000/- (12 సం॥)

**గమనిక:-** ఈ క్రింది క్యూఆర్ కోడ్ ద్వారా పైకం పంపవచ్చు.
**చిరునామా :-**యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాకు పంపండి.

PhonePe
9966250595

Googlepe
9966250595

స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆన్‌లైన్ అకౌంట్ నెం: 30186257961 ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌వారి కొరకు ఐ.యఫ్.యస్.కోడ్:యస్.బి.ఐ.యన్ 0012918, యజ్ఞోపవీతం శివాలయంవీధి.మార్కాపురం-523316 పేరుతో మనియార్డర్ పంపవచ్చు.

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల కొత్త టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.12,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు.2,500 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 10,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజ (220X163 M.M) | = రు. 6,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజ (110X163 M.M) | = రు. 3,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజ (55X163 M.M) | = రు. 2,000 |
| మినిమమ్ సైజు = రు.1000, | క్లాసిఫైడ్ =రు.500 |

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా PAGE MAKER (6.5),/7.0 ANU (7)లో వాట్సాప్‌లో 9966250595కు 20వతేదీలోగాపంపాలి. googlePay/ Phone pay/ ద్వారా 9966250595కి పంపవచ్చు.
-సంపాదకులు



## విషయసూచిక




| | |
|---|---|
| విషయసూచిక | : 3 |
| విలేకర్లు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| జూన్,జులై నెలల | |
| శుభముహుర్తాలు,పండుగలు,సెలవులు | : 6,7 |
| ప్రారంభమైన యమునానది పుష్కరాలు | :8,9 |
| ఇద్దరు బ్రాహ్మణ ప్రముఖులకు 'పద్మశ్రీ'ప్రదానం! | : 10 |
| వార్తలు | : 11,12 |
| ఏ.పి.తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరిపేరుతో స్మృతివనం ఏర్పాటుకు హామీ | : 13 |
| గిర ప్రదక్షిణ అంతర్యం ఏమిటి? | : 14,15 |
| ఏ.పి.బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ షూర్‌హోల్డర్లకు శుభవార్త | : 16 |
| ధారావాహికం: వికాసమంత్రాలు,వార్తలు. | : 17 |
| ఏ.పి.కార్పొరేషన్‌కు ఇచ్చిన నిధులు ఏమయ్యాయి?. | : 18 |
| మంత్రం పవిత్రత,సంప్రదాయాన్ని మార్చే అధికారం ఉందా? | : 19 |
| దేవతాపూజలో ఉపయోగించిన పూలను ఎలా విసర్జించాలి? | : 20 |
| మనిషికి మూడు దు:ఖాలు,అవి ఏమిటి? | : 21 |
| విదులర ధర్మాల్లో భార్య గతించిన పురుషుని కర్తవ్యం ఏమిటి? | : 22 |
| ధారావాహికం: పగడాల గురించి తెలుసుకుందాం!-3 | : 23,24 |
| మరణం ఇంత గొప్పదా? | : 25 |
| గోమాత-మహాలక్ష్మీ | : 26 |
| భార్య ఇంటికి ఆభరణం | : 27 |
| వందకోట్ల హిందువు నిరసన ర్యాలీని జయప్రదం చేయాలి. | : 28 |
| మంత్రోచ్ఛరణ మరియు క్రియకు సమన్వయం ఎందుకు అవసరం? | : 29 |
| జపమాల చరిత్ర-108సంఖ్య వెనుక ఉన్న అంతర్యం ఏమిటి? | : 30 |
| మానవ జీవితంలో నవగ్రహాల ప్రభావం | : 31 |
| జూన్ నెల రాశిఫలాలు | : 32 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం : | 33 నుండి 40వరకు |
| ప్రకటనలు | : 41 |
| చందాదారులకు అప్లికేషన్ మరియు వధూవరుల ప్రొఫార్మా | : 42 |


గమనిక: ఈ పత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి ప్రచురకర్తకు గానీ,సంపాదకునికి గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము -సంపాదకులు

# మా ప్రతినిధులు


మా స్వచ్ఛంధ ప్రతినిధులు

శ్రీ చీమలమర్రి వెంకటసుబ్బారావు,బంగోలు,సెల్: 9502431397.
శ్రీ యం.సుబ్రహ్మన్యం,రైల్వేకోడూరు,సెల్: 7702632655.

విలేకరులు

శ్రీ ఇ.గోపాలరావు,బేగంపేట,హైదరాబాద్,సెల్:8465062272.
శ్రీ తన్నీరు వెంకటపాండురంగకల్యాణ్ శర్మ, చీరాల,సెల్:9949577216.
శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్:8019979039.
శ్రీ దోర్భల కాశీనాథ్‌శర్మ,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీ కె.యస్.వి.యన్.రాధామాధవ్,మిర్యాలగూడ,నల్గొండజిల్లా,సెల్:9492366956.
శ్రీ మణూరు రామకృష్ణ,హైదరాబాద్,సెల్:9848203028,7013583399.
శ్రీ ప్రాత వెంకట రామకృష్ణారావు,రాజాం,విజయనగరంజిల్లా,సెల్:9441650998.


**గమనిక:** విలేకరిగా పనిచేయుటకు ఆసక్తి ఉన్నవారు పై ప్రాంతాల్లోగాక,ఇతర ప్రాంతాల్లో విలేకరిగా పనిచేయవచ్చు. ఈ సదవకాశం బ్రాహ్మణులకు మాత్రమే కలదు.

ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పట్టణప్రాంతాల్లో విలేకరిగా తమకు అర్హత ఉన్నదని భావించేవారు **2పాస్ పోర్టుసైజు ఫోటోలు, బయోడేటా, రూ.300/- పంపిన, వారికి ఐడెంటిటీ కార్డు, ఒక బ్యానర్, రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ, యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్ చేయవచ్చును.**

**యజ్ఞోపవీతం పత్రిక్కి చందాలు పంపేందుకు సులువైనమార్గం**

PhonePe 9966250595

Googlepe 9966250595

# యజ్ఞోపవీతం

## బ్రాహ్మణ చైతన్య మాసపత్రిక

**యజ్ఞోపవీతం పత్రిక చందా కొరకు : -**

S.B.I.Online A/C No:

**30186257961** For NETT BANKING

I.F.S.Code: S.B.I.N0012918

gogoolePay/ Phonepay ద్వారా 9966250595 కి పంపవచ్చు.

## పురుషుల,స్త్రీలకు ధర్మాలు ఏమిటి?

పురుషులకు, స్త్రీలకు, వారివారి ధర్మములు నిర్దేశింపబడినాయి. ఎవరి ధర్మము వారు సక్రమంగా నిర్వర్తిస్తూ వుంటే సమాజము శాంతియుతంగా ఉంటుంది. ఒకరి విధులు మరియొకరు చేయటం చేతనూ, ఈ విధులనే ఎందుకు చేయాలి అని మరొకరు చేస్తున్నది చేస్తే ఎక్కువ ఫలితం ఉంటుందనే ఆశ చేతను విధులను ఉల్లంఘించటంవలన ధర్మం కూడా అతిక్రమింపబడుతున్నది. సమాజము అస్తవ్యస్తమవుతున్నది. అశాంతికి కారణమవుతున్నది. కాబట్టి ఎవరి ధర్మములను వారు ధార్మిక బుద్ధితో ఆచరిస్తే సమాజం శాంతియుతంగా ఉంటుంది. ఈ విధమైన ధార్మిక బుద్ధితో ఆచరణ చేయవలెనంటే మనలో చిత్తశుద్ధి కలగాలి. చిత్తశుద్ధి కలగాలంటే నిరంతరం భగవంతుడిని ప్రార్థించాలి. అందుకని ప్రతి ఒక్కరూ భగవంతుని ప్రార్థించి చిత్తశుద్ధితో ధర్మమును ఆచరించి జీవితాలను సుఖమయం చేసుకోవాలి.

**–జగద్గురు శ్రీశ్రీ విధుశేఖరభారతీ మహాస్వామివారు**

## అమ్మవారికి ద్వాదశ మాసాలలో అర్చించాల్సిన పుష్పాలు / ప్రత్యామ్నాయములు

***దేవీభాగవతే***

***మల్లికా జాతీ కుసుమైః కేతకైశ్చ సుగంధిభిః ।***
***శతపత్రైశ్చ కమలైః కరవీరైశ్చ కోమలైః ॥***
***పున్నాగైః చంపకైశ్చైవ వకులైః కర్ణికారకైః ।***
***అర్చయేజ్జగతాం మాతరం సర్వకామ ప్రసిద్ధయే ॥***

మల్లెలు (మల్లికా), జాజి పూలు (జాతీ), సుగంధభరితమైన మొగలి పూలు (కేతకి), తామర పూలు (శతపత్ర/కమల), కోమలమైన గన్నేరు పూలు (కరవీర), పొన్న పూలు (పున్నాగ), సంపంగి (చంపక), పొగడ పూలు (వకుల) మరియు కొండగోగు పూలతో (కర్ణికార) జగన్మాతను పూజిస్తే సర్వ కోరికలు నెరవేరుతాయి.

## మహాదేవా! శంభో!' అంటేనే ఒక మహా మంత్రం.

**'మహాదేవ'** అంటేనే దేవతలకే దేవుడు అయినటువంటివాడు. దేవతలలో కూడా దైవత్వం అనే శక్తి శివుడే. ఆయన వల్ల లభించిన శక్తితోనే దేవతలు లోకానికి **'శివం'** కలిగిస్తున్నారు. **'శివం'** అంటే శుభం. దేవతలకు కూడా అంతర్యామి యైనటువంటి వాడు గనుక దేవదేవుడు, మహాదేవుడు అయిన పరమేశ్వరుడు శుభములకు మూలమై **'శంభు'** అని చెప్పబడుతున్నాడు. అటువంటి మహేశ్వరునికి నమస్కరిస్తూ **'మహాదేవ శంభో'!! అని ఉచ్చరిస్తాం!**

సంపాదకీయం



# ఉభయ తెలుగు రాష్ట్రాల పేద బ్రాహ్మణులకు మేలు చేకూరగలదా?



ఇటీవల తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్ పదవులను భర్తీ చేయడం జరిగింది. అలాగే సుమారు తొమ్మిది నెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌కు ఛైర్మన్ మరియు డైరెక్టర్ల నియామకం జరిగింది. ఈ రెండు కార్పొరేషన్‌లకు చైర్మన్‌ల నియామకం జరిగితే పేద బ్రాహ్మణులకు సంక్షేమ ఫలాలు అందుతాయని భావించారు. ఈ ఉభయ రాష్ట్రాల్లో ఛైర్మన్ల నియామకం కూడా అయ్యింది కనుక ఇద్దరు చైర్మన్లు కర్యోక్తులై ముందుకు సాగాలి అని బ్రాహ్మణులు కోరుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిన్నర తర్వాత బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియామకం చేశారు. నియామకం జరిగి సుమారు తొమ్మిది నెలలైనా ఏ.పి.బడ్జెట్‌లో రూ.353కోట్లు కేటాయించినట్లు చూపినా,దీంట్లో రూ.330కోట్లు రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సూపర్‌సిక్స్‌లో బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందినవారికే ఖర్చు చేస్తున్నామని,ఆ డబ్బును తిరిగి ప్రభుత్వ ఖజానాకే మరలించారు. ఇక పోతే కేవం రూ.30కోట్లు బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ఖాతాలో ఉన్నట్లు చూపారు. ఇప్పటికి కార్పొరేషన్ పథకం ఒక్కటీ ప్రారంభం కాలేదు. **'గరుడ'** పథకం ద్వారా బీద బ్రాహ్మణులు మరణిస్తే వారికి అంతిమ సంస్కార ఖర్చుల క్రింద రూ.10వేలు ఇస్తామని రాష్ట్ర బి.సీ వెల్‌ఫేర్‌శాఖ మంత్రి చేత ప్రకటనైతే విడుదల చేశారు కానీ, ఒక్కరికి కూడా పంపిణీ చేసిన దాఖలాలే లేవు. ఇదే చైర్మన్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ సొసైటీని బి.సీ కార్పొరేషన్ పరిధి నుండి దేవాదాయశాఖ పరిధిలోకి మార్చాలన్న ప్రతిపాదన పెట్టారు. ఈ ప్రతిపాదన ముఖ్యమంత్రి కార్యాలయం వద్దే పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఇదీ ఆంధ్రప్రదేశ్‌లో నియామకం జరిగిన కార్పొరేషన్ పనితీరు.ఇక. **తెలంగాణలో..**

కొత్తగా మేనెలలలోనే బ్రాహ్మణ పరిషత్‌కు ఛైర్మన్ నియామకం జరిగింది. పాత బకాయిలకుగాను ప్రభుత్వం నుండి రూ.25కోట్లు మంజూరు అయ్యాయి. గత రెండేళ్ళ పాత బకాయిలే సుమారు రూ.100 కోట్లు పైనే ఉంది. ఏడాదికి రూ.100కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు.పాత బకాయిలు కాకుండా అయితే,తెలంగాణ బ్రాహ్మణులకు మరింత ఉపయోగం.కానీ పాత బకాయిలకు జమలే తప్ప ఏ అభివృద్ధి ఇప్పట్లో జరగని పరిస్థితి ఏర్పడింది.

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బ్రాహ్మణ కార్పొరేషన్/పరిషత్‌కు చైర్మన్ల నియామకం జరిగిన తగిన నిధులు ప్రభుత్వం విడుదల చేయకపోతే ఆ పదవులు వారికి అలంకార ప్రాయంగానే మిగిలిపోతాయి. పేద బ్రాహ్మణుడు ఆశగా ఎదురుతెన్నులు చూడాల్సి వస్తున్నది తప్ప వారికి ఫలాలు అందని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా ఇరువురు ఛైర్మన్లు తమ తోటి సామాజికవర్గానికి తాము ఏదోరకంగా మేలు చేయాలన్న చిత్తసుద్ది ఉంటే మన సామాజికవర్గ పారిశ్రామికులను, వ్యాపారవేత్తలను, రిటైర్డ్ ఐ.ఏ.యస్,ఐ.పి.యస్ ఆఫీసర్లు, బ్రాహ్మణులలో ఉన్న సేవాకార్యక్రమాలను నిర్వహించేవారితో సలహా మండలిని నియామకం చేసి,వారి సలహాలు,ఆర్థిక సహాయంతో ముందుకు పోతే మంచి ఫలితాలు ఇవ్వగలదని **"యజ్ఞోపవీతం"** భావిస్తుంది.



**ఓరుగంటి మల్లిక్,**
**సంపాదకులు**

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మైల్‌కు **yagnopaveetham@gmail.com** పంపగలరు

ప్రారంభం: అక్టోబర్-2004



# యజ్ఞోపవీతం



సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

5/51,శివాలయం వీధి, మార్కాపురం - 523316, ప్రకాశం జిల్లా సెల్: 9966250595, (ఫోన్ పే/గోగుల్ పే)



## జూన్ నెలల శుభ ముహూర్తాలు
## పండుగలు - ప్రభుత్వ సెలవులు



### నిజ జ్యేష్ఠ మాసం (16-6-2026 నుండి 14-7-2026 వరకు)

జూన్ 17 శుక్ల తదియ బుధ పునర్వసు గృహారంభం, గృహప్రవేశం, ప్రతిష్ఠ, ఉప నయనం, కర్కాటకం, ర.ఉ.8.53 (శుభ నవాంశ) సింహం, మతాంతర 3 ఉ.11.14 పుష్యమి గృహప్రవేశం మకరం ర.రా.9.21 కుంభం వసురా.11.39

18 చవితి గురు పుష్యమి గృహారంభం, గృహప్రవేశం, ఉపనయనం, ప్రతిష్ఠ అక్షరాభ్యాసం, నామకరణం, కర్కాటకం ర.ఉ.8.01 సింహం రాజ ఉ.11.11 పెండ్లిచూపులు, వాహన ప్రారంభం, రిజిస్ట్రేషన్స్ వృశ్చికం ర.సా.4.37

19 పంచమి శుక్రవారం ఆశ్రేష వ్యవసాయ పనులు, బోరింగ్, ఆపరేషన్స్, కర్కాటకం చోర ఉదయం 7.58 సింహం ర.ఉదయం 11.08 మఘకు వివాహం, గృహప్రవేశం, మకరం రాజ రాత్రి 9.15 కుంభం చోర రా.11.33

20 షష్ఠి శనివారం మఘ వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ఉపనయనం, ప్రతీష్ఠ, అక్షరాభ్యాసం, నామకరణం, కర్కాటకం, వసు ఉదయం 7.54 పుబ్బకు వ్యాపారం, వాహనప్రారంభం, రిజిస్ట్రేషన్స్, పెండ్లిచూపులు, నిశ్చయతాంబూలాలు, వృశ్చికం రహితం సాయంత్రం 4.30

21 సప్తమి ఆదివారం పుబ్బ పెండ్లిచూపులు, సాధారణ పనులు, కర్కాటకం, రహితం ఉదయం 7.50 సింహం చోర ఉదయం 11.00 ఉత్తర వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, మకరం రాజ రా.9.07 మేషం రాజ రా.2.35

22 అష్టమి సోమ ఉత్తర గృహారంభం, గృహప్రవేశం, ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం, నామకరణం, కర్కాటకం వసు ఉ.7.46 సింహం ర.ఉ.10.56 హస్తకు గృహ ప్రవేశం, గర్భాదానం, మకరం ర. రా.9.3 కుంభం వసు రా.11.21 మేషం ర.రా.2.31

23 నవమి గురువారం విశాఖ రాజ. సా. ధకు అద్దె ఇల్లు మారుటకు, మిధునము రహితం తెల అనూరాధకు 4.48 24 దశమి శుక్ర అనూరాధకు వ్యాపారం, పెండిచూపులు, సాధారణ పనులకు ధనుషి ర.సా.5.27 సాధారణ పనులు సింహం ర.ఉ.8.47

25 ఏకాదశి శని జ్యేష వ్యాపారం, ద్వాదశి అది మూల అన్నప్రాశనం, సీమంతం, ఊయల సింహం మతాంతరం ఉ26 .8.43

27 త్రయోదశి సోమ మూల అన్నప్రాశనం, సీమంతం, ఊయల, అద్దెఇల్లు మారు టకు, సింహం ర.ఉ.8.39 పూర్వాషాఢ పెండిచూపులకు ధనుషి ర.

28 చతుర్దశి మంగళ ఉత్తరాషాడకు అద్దెఇల్లు మారుటకు మిధునం ర. తెల్ల 4.28 సా.5.15

29 పూర్ణిమ బుధవారం ఉత్తరాషాఢ అన్నప్రాశనం, ఊయల, సీమంతం, వ్యాపారం, అద్దె ఇల్లు మారుటకు సింహం ర. ఉ. 8.31, శ్రవణం పెండ్లి చూపులు, నూతనవస్తువులు ప్రారంభించుటకు ధనుషి రహితం సా.5.07

30 బహుళ పాడ్యమి గురువారం, శ్రవణం అన్నప్రాశనము, ఊయల, సీమం తము, పెండ్లిచూపులు, అద్దె ఇల్లు మారుటకు సింహము చోర. ఉదయం 8.27 ధనిష్ఠకు అద్దెఇల్లుమారుటకు మిధునం రహితం తెల్లవారు 4.20

జూలై1 బహుళపాడ్యమి బుధవారము ఉత్తరాషాఢ వివాహం,గృహారంభం, గృహప్రవేశము, ఉపనయనము, ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం, నామకరణం, కర్కాటకం రాజ ఉదయం 7.10, సింహం రహితము ఉదయము 10.20

2 విదియ గురువారం ఉత్తరాషాడకు వివాహం, గృహారంభం, గృహప్రవేశం. ప్రతిష్ఠ, ఉపనయనం, అక్షరాభ్యాసం, నామకరణం, కర్కాటకం, రహితం ఉదయం 7.06 శ్రవణం వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, మకరం రాజ రాత్రి 8.23 కుంభం చోర రాత్రి 10.41 మేషం రహీతం రాత్రి 1.51

3 తదియ శుక్రవారం శ్రవణం వివాహం, ఉపనయనం, గృహారంభం, గృహ ప్రవేశం, ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం, నామకరణం, కర్కాటకం వసు ఉదయం 7.02 ధనిష్ఠకు వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, మకరం రహితం రాత్రి 8.19 కుంభము వసు రాత్రి 10.37 మేషం రహితము రాత్రి 1.47

4 చవితి శనివారం ధనిష్ఠ వివాహం, గృహారంభం, గృహప్రవేశం, దేవతాప్రతిష్ఠ. ప్రవేశం, దేవతాప్రతిష్ఠ, ఉపన
యనం, అక్షరాభ్యాసం, నామకరణం, సింహం రాజఉ. 10.08 శతభిషం, వివాహం,,గృహప్రవేశం, గర్భాదానం, క గర్భాదానం, కుంభం రాజ రా. 10.34 మేషం మతాంతర రా.1.43

5 పంచమి ఆదివారం శతభిషం వివాహం, ఉపనయనం, గృహారంభం, గృహ ప్రవేశం,ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం, నామకరణం, అన్నప్రాశనం కర్కాటకం రహితం ఉ. 6.55 పూర్వాభాద్రకు గర్భాదానం, కుంభము రహితం రాత్రి 10.30

మిగతా ప్రక్క పేజీలో. . .

6 షష్ఠి సోమవారం పూర్వాభాద్ర ఋగ్వేదులకు ఉపనయనం, కర్కాటకం మతాంతర ఉ.6.51 సింహం రాజ ఉ.10.01 ఉత్తరాభాద్రకు గృహప్రవేశం, గర్భాదానం, మకరం రహితం రాత్రి 8.08 గృహప్రవేశం మేషం సింహం ర.రా.1.36

7సప్తమి మంగళ ఉత్తరాభాద్ర ఆపరేషన్స్ కర్కాటకం రాజ ఉ.6.47 సింహం చోర ఉ.9.57.

8 అష్టమి బుధవారం రేవతి వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం,నామకరణం, కర్కాటకం ర.ఉదయం 6. 43 సింహం మతాం తర ఉదయం 9.53 అశ్వని వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, మకరం చోర రాత్రి 8.00 కుంభం రహితం రాత్రి 10.18 మేషం చోర రాత్రి 1.28.

9 నవమి గురు అశ్వని వివాహం,గృహప్రవేశం,ప్రతిష్ఠ,ఉపనయనం,నామకరణం,కర్కాటకం మతాంతర ఉదయం.6.39 సింహం ర.ఉ.9.49.

## ఆషాఢమాసం (15-7-2026 నుండి 12-8-2026 వరకు)

జూలై 16 శుక్ల విదియ గురు ఆశ్రేష ఆపరేషన్స్ సాధారణపనులకు కర్కాటకు ఉ. 6.11 సంహు ఉ. 9.21

17 తదియ శుక్ర మఘ అన్నప్రాశన, సీమంతం, ఊయల, పెండ్లి చూపులు, వ్యాపారం, రిజిష్ట్రేషన్స్, అద్దె ఇల్లు మారుటకు, సింహం చోర ఉ. 9.17 ధనుషి సా.5.53

18 చవితి శని పుబ్బ పెండ్లి చూపులు, వ్యాపారం, సింహం ర.ఉ.9.13 ధనురాజ సా.5.49

19 పంచమి ఆది ఉత్తర అన్నపాశనం, ఊయల, సమంతం, అద్దె ఇల్లు మారుటకు సింహం ర.ఉ.9.09 జాధారణ పనులకు ధనుషి ర.సా.5.45.

20 షష్ఠి శనివారం మఘ వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ఉపనయనం, ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం, నామకరణం, కర్కాటకం, వసు ఉదయం 7.54 పుబ్బకు వ్యాపారం, వాహనప్రారంభం, రిజిష్ట్రేషన్స్, పెండ్లిచూపులు, నిశ్చయతాంబూలాలు, వృశ్చికం రహితం సాయంత్రం 4.30

21 సప్తమి ఆదివారం పుబ్బ పెండ్లిచూపులు, సాధారణ పనులు, కర్కాటకం, రహితం ఉదయం 7.50 సింహం చోర ఉదయం 11.00 ఉత్తర వివాహం, గృహప్రవేశం, గర్భాదానం, మకరం రాజ రా.9.07 మేషం రాజ రా.2.35

22 అష్టమి సోమ ఉత్తర గృహారంభం, గృహప్రవేశం, ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం, నామకరణం, కర్కాటకం వసు ఉ.7.46 సింహం ర.ఉ.10.56 హస్తకు గృహ ప్రవేశం, గర్భాదానం, మకరం ర. రా.9.3 కుంభం వసు రా.11.21 మేషం ర.రా.2.31

23 నవమి మంగళ హస్త ఆపరేషన్స్ కర్కాటకం ఉ.7.42 సింహం ర.ఉ.10.52

24 దశమి బుధవారం చిత్ర వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ఉపనయ సం, ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం, నామకరణం, కర్కాటకం రహితం ఉదయం 7.38 సింహంచోర ఉదయం 10.48 స్వాతికి వివాహం, గృహప్రవేశం, గర్భాదానం మకరం రాజ రాత్రి 8.55 మేషం రాజ రాత్రి 2.23

25 ఏకాదశి గురు స్వాతి వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ఉపనయనం, ప్రతిష్ఠ,నామకరణం, అక్షరాభ్యాసం, కర్కాటకం, వసు ఉ.7.34 సింహం ర.ఉ.10.44

26 ద్వాదశి శుక్ర విశాఖ వ్యాపారం ఆపరేషన్స్ సింహం ర.ఉ.10.40 అనూరాధ వివాహం,గృహప్రవేశం, గర్భాదానం, మకరం వసు రా. 8.47 కుంభం మతాంతర రా.11.05

27 త్రయోదశి సోమ మూల అన్నప్రాశనం,సీమంతం,ఊయల,వ్యాపారం,అద్దె ఇలు మారుటకు సింహం ర.ఉ .8.39.పూర్వాషాఢ పెండ్లిచూపులకు ధనుషీ ర.సా.5.15.

28 చతుర్దశి మంగళ ఉత్తరాషాడకు అద్దెఇల్లు మారుటకు మిధునం ర. తెల్ల 4.28 సా.5.15

29 పూర్ణిమ బుధవారం ఉత్తరాషాఢ అన్నప్రాశనం, ఊయల, సీమంతం, వ్యాపారం, అద్దె ఇల్లు మారుటకు సింహం ర. ఉ . 8.31, శ్రవణం పెండ్లి చూపులు, నూతనవస్తువులు ప్రారంభించుటకు ధనుషి రహితం సా.5.07

30 బహుళ పాడ్యమి గురువారం, శ్రవణం అన్నప్రాశనము, ఊయల, సీమం తము, పెండ్లిచూపులు, అద్దె ఇల్లు మారుటకు సింహము చోర. ఉదయం 8.27 ధనిష్ఠకు అద్దెఇల్లుమారుటకు మిధునం రహితం తెల్లవారు 4.20.

31 విదియ శుక్ర ధనిష్ఠకు పెండ్లి చూపులు,సాధారణ పనులకు ధనుషి ర.సా.4.59.

ఆగష్టు 1 తదియ శనివారం శతభిషం అన్నప్రాశనం,ఊయల,సీమంతం,అద్దె ఇల్లు మారుటకు,సింహం ర.ఉ.8.19 పెండ్లిచూపులు,ధనుషి ర.సా.4.55.

2 చవితి ఆది పూర్వాభద్రా సాధారణ పనులు,వ్యవసాయ పనులకు,సింహం వసు ఉ.8.15.

3 పంచమి సోమవారం ఉత్తరాభాద్ర అన్నప్రాశనము, సీమంతం, ఊయల, అద్దె ఇల్లు మారుటకు, వ్యాపారం సింహం (మతాంతరం) ఉదయం 8.11

4. షష్టి మంగళ రేవతి ఆపరేషన్స్, సింహం ర. ఉ. 8.07 తుల ర.మ.12.37

5 సప్తమి బుధ అశ్విని అన్నప్రాశనం, ఊయల, సీమంతం సింహం వసు ఉ.8.04

## జూన్-2026.

15 మిధున సంక్రాంతి.

24 దశపాపహర దశమి,సేతు బంధన రామేశ్వర ప్రతిష్ఠ.

25 రామలక్ష్మణ ద్వాదశి.

29 ఏరువాక పూర్ణిమ.

## జూలై-2026

12 కూర్మజయంతి.

14 వటసావిత్రి వ్రతం.

15 గురు మూఢమి ప్రార..

16 పూరీలో జగన్నాథ రథయాత్ర.

17 కర్కాటక సంక్రాంతి దక్షిణాయణం ప్రా॥

24 శౌక వ్రతారంభం.

25 తొలి ఏకాదశి.

29 గురు పూర్ణమి,వ్యాసపూర్ణమి

## ఆగష్టు-2026

2 సికింద్రాబాద్‌లో మహంకాళి జాతర

9 హైదరాబాద్‌లో బోనాలు.

15 చుక్కల అమావాస్య.

15 భారత స్వాతంత్ర్యదినోత్సవం గురుమూఢమి ఆఖరు.

16వతేదీ రాయలసీమలో నాగుల చవితి.

17 గరుడ పంచమి.

18 శ్రావణ మంగళ గౌరీవ్రతం.

21 వరలక్ష్మీ వ్రతం.

26 ఓనమ్ పండుగ

28 రాఖీ పండుగ

రక్షాబంధన్

వైఖనస జయంతి

జంధ్యాల పూర్ణిమ

## సెప్టెంబర్-2026

4 శ్రీకృష్ణజయంతి

5 ఉపాధ్యాయుల దినోత్సవం

14 వినాయక చవితి.

15 ఋషి పంచమి

ఉపనిషత్తులు ఆవులు, పార్థుడు దూడ, శ్రీకృష్ణుడు పిండిన పాలు గీత.

# ప్రారంభమైన శ్రీ యమునా నది పుష్కరాలు



శ్రీ పరాభవ నామ సంవత్సర అధిక జ్యేష్ట మాస బహుళ విదియ మంగళవారము 2-6-2026 నుండి 13-6-2026 అధిక జ్యేష్ట మాస బహుల త్రయోదశి శనివారము వరకు 12 ఆడి పుష్కరము రోజులు.తేది 1-6-2026 సోమవారము రాత్రి గం. 1-50 ని॥లకు దేవగురువు బృహస్పతి కర్కాటక రాశి లోనికి ప్రవేశము. రాత్రి సమయము గాన మరుసటిరోజు మంగళవారము నుండి పుష్కర స్నానములు ప్రారంభము.

పుష్కరములలో నాల్గవ నది పుష్కరము **'యమున'.** హిమాలయములలో ఆవిర్భవించినది. ఉత్తరప్రదేశ్ లోని తెహ్రిగడ్వాల్ ప్రాంతములోని కాళింద్రి పర్వత శిఖరములో (కళింగ శిఖరము) యమున ఉద్భవించినది. కావుననే ఈ నది **'కాళింది'** నదిగా గూడా పిలవబడుచున్నది. **'యమునోత్రి'**కి షుమారు 6 1/2 కిలోమీటర్ల పైన యున్నది. ఇచట యమునా నది ఆలయము గూడా గలదు.**'యమున విగ్రహము తాబేలు మీద నీటి కడవ పట్టుకొని యున్నట్లు యుంటుంది"**. ఇది జీవనది.

**సూర్యకుండ్ ఘట్టము :-**యమునోత్రిలో **"సూర్యకుండ్"** వేడి నీటి గుండములు గలవు. యమున అచటి నుండి శివాలిక్ పర్వత శ్రేణులలో నుండి ఫెజాబాద్ దగ్గర మైదాన ప్రాంతము చేరుకుంటుంది. అచటి నుండి నేటి భారతదేశ రాజధాని ఢిల్లీ వెంబడి ప్రవహిస్తూ, బృందావనము, మధుర పుణ్యక్షేత్రములకు చేరుతుంది.

**ముత్రా లేక మధుర :-** హిందువులందరికి మోక్ష మొసంగు పవిత్ర క్షేత్రము **'యమునా నది'.** ఈ క్షేత్రమునకు ఎడమ వైపు ప్రవహించు చుండును. శ్రీకృష్ణ పరమాత్మ జన్మస్థానము. బాల్యములోని క్రీడారంగము. శ్రీరాముల వారి సోదరుడు శతృఘ్నునిచే నిర్మింపబడిన నగరము. ధృవునికి అమరత్వమునిచ్చిన ప్రదేశము. మధురానగర సమీపములో పెద్ద **"దిబ్బ"** గలదు. ఇచట మల్లయోధులతో శ్రీ బాల**'క్రిష్ణయ్య'** యుద్ధము చేసిన ప్రదేశము

**విశ్రామ ఘాట్ :-** ప్రదేశము. యమునా నది తీరములో ధృవఘాట్, కంసఘాతికా ఘాట్, మొదలగు శ్రీ కృష్ణ పరమాతు కంసుని సంహరించి యమునా నది ఒడ్డున విశ్రాంతి తీసుకున్న స్నాన ఘట్టములు గలవు.

గోవులను కాపాడిన ప్రదేశము. ఇచటనే దగ్గరలో యమునా నది ఒక పాయగా యమునా నది తీరమున కృష్ణపరమాత్మ గోవర్ధన గిరిని ఎత్తి గోపాలురను, చీలినది. ఆ ప్రదేశము బృందావనము శ్రీ బలరాముని అభ్యర్ధన మేర యమునా నది పాయగా చీలినది.

**బృందావనము :-** మధురా నగరమునకు దగ్గరలో గలదు. శ్రీకృష్ణ బలరాములు బాల్యములో ఆటలాడిన బృందావనము ఇందు గలదు. నేడు బృందావనము రైలు స్టేషను గూడా గలదు. ఇచట షుమారు 35 తీర్ల స్నాన ఘట్టములు గలవు. అందులో ముఖ్యమైనవి కొన్ని.

**కేశఘాట్ :-** శ్రీకృష్ణ పరమాత్మ కేశియను రాక్షసుని సంహరించిన ప్రదేశము.

**హనుమాన్ ఘాట్ :-** శ్రీకృష్ణునికి శ్రీ హనుమాన్ దర్శనమిచ్చిన ప్రదేశము.

**భ్రమర ఘాట్ (లేదా) బోరా ఘాట్ :-** తుమ్మెదలతో శ్రీకృష్ణ బలరాములు ఆటలాడిన ప్రదేశము.

**బేలా ఘాట్ (లేదా) వస్త్రాపహరణ ఘాట్ :-** శ్రీకృష్ణునిచే గోపికా వస్త్రాపహరణ ప్రదేశము.

**రాసక్రీడీ ఘట్టము :-** గోపికల చేత రాసక్రీడల ప్రదేశము. ఇచట రాధా మందిరము గలదు.

**కాళీ ఘాట్ :-** శ్రీకృష్ణపరమాత్మ కాళీ సర్పమును మర్దించిన ప్రదేశము.

**బన్సీవాలా ఘాట్ :-** ఇచట బాలక్రిష్ణాలయము గలదు. ఆనాడు వేణుగాన మొనర్చిన "కదంబ" వృక్షము గల ప్రదేశము. శ్రావణ మాసములో ఇచట శ్రీ రాధాకృష్ణుల కల్యాణము జరుగును.

హర్యాణా లోని యమునా నగర్ నోయిడా నగరములో యమునా నది ప్రవహించును. ఇచట యమునా నది జలములు తెల్లగా యుండును.నైమిశారణ్యములో శ్రీ శుక మహర్షి భాగవతము, శ్రీకృష్ణుని లీలలు వినిపించునపుడు యమున (నది) తప్పక వచ్చెడిదట. యమునా నది **'మధుర, బృందావనము'** లను దాటి **'ఆగ్రా'** వెంబడి ప్రవహించును. శ్రీమహా విష్ణు ఆరవ

*మిగతా ప్రక్క పేజీలో...*

**గీత అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించును.**

*8వ పేజీ తరువాయి...*

అవతారము పరశురాముని జన్మస్థానము ఆగ్రా. హిందువులకు పవిత్ర ప్రదేశము. క్రీ.శ. 1648వ సంవత్సరములో షాజహాను తన భార్య ముంతాజ్ బేగము పేర ఒక మహల్ నిర్మించెను. దాని పేరే తాజ్మహల్. ఆగ్రాలో కలదు. ప్రపంచపు ఏడు వింతలలో ఒకటి. ఆగ్రా నగరము నుండి యమునా నది షుమారు 1370 కిలోమీటర్ల పొడవుతో 3 లక్షల 59 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణము భూమిని సస్యశ్యామలముగా పాడి పంటలతో విరాజిల్లుచున్నది.

**అలహాబాద్ దగ్గర ప్రయాగరాజ్ త్రివేణి సంగమము :-** ఆగ్రా నుండి షుమారు (400) నాలుగు వందల కిలోమీటర్ల దూరములో అలహాబాద్ ప్రయాగరాజ్ (మూడు పవిత్ర నదుల సంగమము) గలదు. ఇచట **"యమునా నది"** తన ప్రాణా స్నేహితురాలైన గంగానదితో, అంతర్వాహిని యగు సరస్వతి నది సంగమించు ప్రదేశము. **"గంగ-యమున-సరస్వతి"**తో మూడు నదుల సంగమ ప్రదేశము గాన **"త్రివేణి సంగమము"** గా ప్రఖ్యాతి నొందిన హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రము. **'60'** అరవై కోట్ల పుణ్యా తీర్థములు. ఈ సంగమములో కలిసి యుండును. భారతదేశము రాజధాని ఢిల్లీ. ఢిల్లీ నగరములో యమునా నదిపై యమున బ్రి గలదు. ఈ బ్రిడ్జి పొడవు (2640) రెండు వేల ఆరు వందల నలభై అడుగులు:

***<u>ఉప నదులు :-</u>*** **చంబల్ నది :** పురాణములలో చర్మణ్వతి అనెడివారు. వింధ్య పర్వత వరుసలలో **"జనపాల్"** కొండలందు **'చెంబలి'** నది పుట్టి ఇటార్సి నగరము దగ్గర యము నదిలో కలియుచున్నది.

**గౌరి నది:** ఇది సిమ్లా నుండి సౌంటాసాహెబ్ అను చోట యమునా నదిలో కలియుచున్నది.

**సాహిబి:** యుజాఫర్ నగర్ వద్ద యమునా నదిలో కలియుచున్నది.

**బెట్వా-ధసన్-సింధ్-కెన్ టాన్ నదులు:** యమునానదిలో కలియున్న వ్యవసాయ పరముగా కొన్ని వేల ఎకరములు సాగులో కలవు.

**దూస్ కాలువ :** ఈ కాలువ ద్వారా కొన్ని వేల ఎకరములు వ్యవసాయ పరముగా సాగులో యున్నవి.

యమునా నది వ్యవసాయమునకు, పరిశ్రమల అభివృద్ధికి ఉ పయోగపడుచున్నది. యమునా నదికి (3) మూడు ముఖ్యమైన కాలువలు గలవు

**1. తూర్పు యమునా కాలువ :** ఈ కాలువ ద్వారా (2) రెండు లక్షల ఎకరములకు పైగా సాగులో యున్నది.

**2. పడమర యమునా కాలువ :** (6) ఆరు లక్షల ఎకరములకు పైగా, సాగులో వ్యవసాయకముగా గలదు.

**3. ఆగ్రా కాలువ :** ఈ కాలువ ద్వారా (2) రెండు లక్షల ఎకవరములకు పైగా సాగులో గలదు.

**వేదములు, పురాణములలో ప్రాశస్త్యము :-**

యమునా నది వర్ణన ఋగ్వేదము లోను,అథర్వణ వేదములోను,శతపథ, ఐతరేయ మొదలగు ఉపనిషత్తుల లోను, షడ్వింశ బ్రాహ్మణములలోను, ఆపస్తంభ మంత్ర పాఠము లోను ప్రస్తావన గలదు.రామాయణములో శ్రీ సీతారామలక్ష్మణులు వనవాస సమయములో యమునా నదిని దాటటము,సీతాదేవి నదిని స్తుతించుట గలదు.అయోధ్యను పరిపాలించిన మాంధాత చక్రవర్తి, వేదవ్యాస మహర్షి యమునా నదీ తీరములో జనన మొందినట్లు గలదు.

**తీరములో జరిగినవి.** భాగవతములో శ్రీకృష్ణుని బాల్యలీలలు, రాసక్రీడలు యమునా నది యమునా నది కథ :-

**సూర్య వంశము :** బ్రహ్మ గారి వలన మరీచి మహర్షి- మరీచి మహర్షికి కశ్యప

**ప్రజాపతి -** కశ్యపునికి అదితి యందు సూర్యభగవానుల వారు- సూర్యభగవానునికి సంజ్ఞాదేవి యందు (విశ్వకర్మ పుత్రిక) వైవస్వత మనువు, యమధర్మరాజు-యమున కలిగిరి, సూర్యభగవానులు శాశ్వతముగా సంజ్ఞాదేవిని వదిలిపెట్టినందున యమున దుఃఖముతో తన అశ్రుధారలతో స్వయముగా నదిగా మారినది. సూర్యునికి ఛాయాదేవికి (సంజ్ఞాదేవి ప్రతిరూపము) శనైశ్చర గ్రహము వైవస్వత మనువా శ్రద్ధాదేవికి **"ఇక్ష్వాకు"** కలిగెను. ఈయన పేరున ఇక్ష్వాకు వంశము వచ్చినది

**చంద్ర వంశము :** వైవస్వత మనువు కుమార్తె **'ఇళ'**ను చంద్రుని కుమారుడు (బుధ గ్రహము) బుధునికిచ్చి వివాహము చేసెను. చారిత్రక రీత్యా యమునా తీరములో మౌర్య వంశము రాజులు, గుప్త రాజులు హర్షుడు, రాజపుత్రు సిక్కులు పరిపాలించిరి. వీరు ఇచట సుల్తానులు, మొఘలులు, బ్రిటీషు వాళ యుద్ధము చేసిరి.**భగినీ హస్త భోజనము :** అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముల అనుబంధము.

సంవత్సరము కార్తీక మాస శుద్ధ విదియ నాడు యమధర్మరాజు చెల్లెలగు ఇంటికి వచ్చి, ఆతిథ్యము స్వీకరించి, దీర్ఘసుమంగళిగా ఆశీర్వదించెడివాడు అన్నది పురాణ కథనం.

మానసిక ప్రశాంతతకు కర్తవ్య నిర్వాహణకు గీత మార్గదర్శి.

# ఇద్దరు బ్రాహ్మణ ప్రముఖులకు "పద్మశ్రీ"ప్రధానం!



మేనెల25వతేదీన ప్రతిష్ఠాకరమైన పురస్కారాలు మన ఆంధ్రప్రదేశ్ నుండి ఇద్దరు బ్రాహ్మణులకు **"పద్మశ్రీ"**ప్రధానం జరిగింది. వీరిలో మొదటివారు దివగింత గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్(కళలు).వీరు తిరుమల తిరుపతి దేవస్థాణ ఆస్థాన విద్యాసులుగా పనిచేశారు. కాగా రెండవ వారు వెపటి కుటుంబ శాస్త్రి(సాహిత్య,విద్య)విభాగం నుండి ఎంపికయ్యారు. ఈ ప్రధానం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా



గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ కుమారుడు అనిల్ కుమార్,ప్రఖ్యాత సంస్కృత పండితులు అద్వైత వేదాంతాన్ని ప్రపంచవ్యాప్తం చేయడానికి ప్రయత్నిస్తున్న విద్యావేత్త,కాంచీపురం శ్రీచంద్రశేఖర సరస్వతి విశ్వవిద్యాలయ కులపతి ప్రొఫెసర్ వెంపటి కుటుంబశాస్త్రి అందుకున్నారు.ఇది బ్రాహ్మణ జాతికే గర్వకారణం. ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు, అన్నమాచార్య కీర్తనల ప్రచారకుడు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ (నవంబర్ 9,1948–మార్చి 9, 2025). ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) లో దాదాపు 28 సంవత్సరాల పాటు ఆస్థాన గాయకునిగా సేవలందించారు.**ఆయన గురించి క్లుప్త సమాచారం: జననం:** నవంబరు 9, 1948.సేవలు: 1978 నుండి 2006 వరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆస్థాన గాయకునిగా పనిచేశారు.**స్వరకల్పన:** 600లకు పైగా అన్నమాచార్య సంకీర్తనలకు మధురమైన స్వరకల్పన చేశారు.పురస్కారాలు: ప్రతిష్టాత్మకమైన **'సంగీత నాటక అకాడమీ'** అవార్డును (2020) అందుకున్నారు. అహోబిల మఠం ఆస్థాన విద్వాంసుడిగా కూడా ఉన్నారు.మరణం: మార్చి 9, 2025 న తిరుపతిలోని తన స్వగృహంలో కన్నుమూశారు.

**శ్రీవెంపటి కుటుంబ శాస్త్రి** (జననం 1950) ఒక భారతీయ విద్యావేత్త. ఆయన 2003 నుండి 2008 వరకు రాష్ట్రీయ



సంస్కృత సంస్థాన్ వైస్-ఛాన్సలర్‌గా పనిచేశారు.ఆయన అంతర్జాతీయ సంస్కృత అధ్యయనాల సంఘం (International Association of Sanskrit Studies) అధ్యక్షుడిగా ఉన్నారు .వీరు పదిహేనవ ప్రపంచ సంస్కృత సదస్సు యొక్క నిర్వాహక కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన విస్తృత వేదిక్ స్టడీస్ అసోసియేషన్ (Wider Association of Vidic Studies) యొక్క పాలక మండలిలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన ట్యూరిన్ నుండి ప్రచురితమయ్యే, అంతర్జాతీయ సంస్కృత అధ్యయనాల సంఘం యొక్క పత్రిక అయిన **'ఇండోలాజికా టౌరినెన్సియా'** సంపాదకవర్గంలో ఉన్నారు . భారత ప్రభుత్వం 2026లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా పద్మశ్రీ పురస్కారాన్ని ప్రధానం జరిగింది.

# కాశీలో రూ.16లక్షల విరాళంతోనే శాశ్వత వసతి,భోజనం

వారణాశిలోని కేధార్‌ఖండమునందలి యల్.ఐ.సి ఆఫీసుకు ఎదురుగా సోనార్పుర,గంగానదికి అతి సమీపంలో కేదార్ గుడి,చింతామణ,గణపతి దేవాలయం మరియు తిలభ్డాఏశ్వర్ దేవాలయాలకు దగ్గరలో శ్రీయాజ్ఞవల్క్య ఫౌండేషన్‌ట్రస్టు వారి శ్రీ యాజ్ఞవల్క్య ఆశ్రమము నిర్మాణం జరుగుతున్నది.ఈ ఆశ్రమంలో రూముకు రూ.16లక్షల రూపాయల విరాళం ఇచ్చిన దాత శాశ్వతంగా ఆశ్రమంలో రూము సదుపాయంతోపాటు ఉచితంగా భోజనం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అంతేగా దాత వారసులకు ఏడాదికి 30రోజులు ఉచిత వసతి,భోజనసదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు వివరాలకు:7207616343,7032438738ని సంప్రదించవచ్చు.



**మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో ఇటీవల కలిసిన ఆపన్న బ్రాహ్మణ సేవా సంఘ నాయకులు జ్వాలాపురి శ్రీకాంత్ తదితరులు.**

# తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌కు రూ.25కోట్లు మంజూరు



తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రూ. 25కోట్లు విడుదల చేసినట్లు ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. పరిషత్‌కు 2025-26 సంవత్సరానికి గాను బడ్జెట్‌లో రూ. 100కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించగా,త్రైమాసిక బడ్జెట్ నిధులను తాజాగా విడుదల చేశారు. అయితే తెలంగాణ బ్రాహ్మణసంక్షేమ పరిషత్‌కు గత బకాయిలే సుమారు రూ. 80కోట్లు ఉన్నట్లు తెలిసింది. విదేశి విద్య పథకం ద్వారా విదేశాలలో చదువుతున్న విద్యార్థులకు చెల్లించాల్సి ఫీజు బకాయిలే సుమారు రూ. 48కోట్లు ఉన్నాయని, బెస్ట్ స్కీం క్రింద ఔత్సాహిత యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహంగా ఇవ్వాల్సిన సబ్సిడీ బకాయిలు సుమారు రూ. 20కోట్లు ఉన్నట్లు తెలిసింది.

# బ్రాహ్మణుల సంక్షేమంకోసం కృషి చేస్తా!



నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానిస్తున్న బ్రాహ్మణ భాగ్యనగర్ సొసైటీ సభ్యులు

నాగోల్, మే 17 : రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రాహ్మణ పరిషత్ నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కొత్తపేటలో న్యూమారుతినగర్ లోని బాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ ఆధ్యక్ష ప్రధాన కార్యదర్శి వై. భవాని, వైష్ణవి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీపాద తెలంగాణ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఇష్టాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్. వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద బ్రాహ్మణులకు ఆర్థిక, విద్యా. వైద్య సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అందరూ కలిసి కట్టుగా ఉండి తమకు రావలసిన సంక్షేమ పథకాలను సాధించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సహకారంతో బ్రహ్మణుల ఆచివృద్ధి అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. బ్రాహ్మణుల ఆత్మగౌరవం ఎక్కడ దెబ్బతిన్న బ్రాహ్మణ పరిషత్ ముందు ఉంటుందని తెలిపారు. అనేక సంవత్సరాలు ఏపీలో విజయవంతం కొనసాగుతున్న బ్రాహ్మం క్రెడిట్ సొసైటీ పై అక్కడి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకొని మాన దగ్గర అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణలో బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీకి 100 కోట్ల నిధులు సమకూర్చే లక్ష్యంగా ముందుకు సాగుతాయని తెలిపారు. సొసైటికి తాను కూడా ఫండ్ ఇస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సంఘాల సహకారంతో పరిషన్ను బలోపేతం దేవీ సంక్షేమం పథకాలు అందించడంతో చరిత్రలో నిలబడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను తిరిగి బ్రాహ్మణ సమాజ ఉన్నతి,సంక్షేము పునర్నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ బ్రాహ్మణ సొసైటీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శేషసాయి వర ప్రసాద్ ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తులసి శ్రీనివాస్, జనార్దన్ మూర్తి, వక్కలంక శ్రీనివాస్, దుద్దు సుబ్రహ్మణం, వారణాసి వంశీ, చైతన్యపురి మాజీ కార్పొరేటర్ రంగ నర్సింహగుప్త, పప్పు వెంకట్,కర్రామూర్తి,ఆంజకేయులు,అబ్బుర్,పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## డా॥ ఐలావఝ్జల రామకృష్ణశాస్త్రి శివైఖ్యం

శత దేవాలయాల ప్రతిష్టాపకులు, డాక్టర్ ఐలావఝ్జల రామకృష్ణ మేనెల 30వతేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో శివైక్యం చెందారు బుగ్వేద పండితులు ప్రతిష్టా గ్రంథ సంకలనకర్త అమ్మవారి ఉపాసకులు వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని మొన్న మార్చి తోటి 100 సంవత్సరం లపైన జీవించిన మహోన్నతమైన వ్యక్తి బద్వేల్ పట్టణానికి చెందిన పతిష్టలు చేసే బ్రాహ్మలు ఉన్నారని పేరు కూడా వచ్చింది. వీరు మనందరిని వదిలి వెళ్ళటం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరి, స్వర్గ ప్రాప్తి కలగాలని ఆ భగవంతుని "యజ్ఞోపవీతం" మనసారా కోరుతున్నది. ఆయన శిష్యులు ఎంతోమంది ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్ఠాకార్యక్రమాలను నిర్వహిస్తూ జీవిస్తున్నారు.

## ఉచితంగా యమునానది పుష్కరాల పుస్తకం!

2026, జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభమైన యమునానది పుష్కరాలు సందర్భంగా,స్నాన సంకల్పం, పితృతర్పణాలు,బృందావన క్షేత్ర సంకల్పంతో ఉన్న ఈ పుస్తకం పంపించబడును. **గుంటూరు కోటేశ్వరరావు ,సెల్: 98499 52347**

**మానవుని జీవిత పరమగమ్యం చేర్చునది భగవద్గీత.**

# వావిలాల గోపాలకృష్ణయ్య వారసురాలు మృతి





*వావిలాల గోపాలకృష్ణయ్య వారసత్వాన్ని కొనసాగించిన లీలామహేశ్వరి.*
*సారా నిషేధం, సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమాల్లో కీలకపాత్ర.*
*ఉపాధ్యాయురాలిగా విశేష సేవలు, గుంటూరులో ముగిసిన అంత్యక్రియలు.*

**'ఆంధ్రా గాంధీ',** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య పెంచుకున్న కుమార్తె వావిలాల లీలామహేశ్వరి (87) హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మే 15వతేదీ అర్ధరాత్రి మరణించారు.వావిలాల గోపాలకృష్ణయ్య నీడలో పెరిగిన లీలామహేశ్వరి ఆయన విలువల్ని పుణికిపుచ్చుకున్నారు. జీవిత చరమాంకంలో గోపాలకృష్ణయ్యను ఆమె కంటికి రెప్పలా చూసుకున్నారు.గుంటూరు అరండల్పేట 9/2వ అడ్డరోడ్డులోని వావిలాల గోపాలకృష్ణయ్య నివాసం ప్రస్తుతం అపార్ట్మెంట్గా మారగా..లీలామహేశ్వరి అక్కడే నివసిస్తూ తండ్రి వారసత్వాన్ని,జ్ఞాపకాలను కాపాడు కుంటూ వచ్చారు. కుమారి వావిలాల లీలామహేశ్వరి 1939 జూన్ 4న వావిలాల బ్రహ్మసోమ యాజులు, అఖిలాండేశ్వరి అన్నపూర్ణమ్మ దంప తులకు గుంటూరులో జన్మించారు. గోపాలకృష్ణ య్యకు బ్రహ్మసోమయాజులు పెద్ద అన్న. లీలామహేశ్వరిని గోపాలకృష్ణ పెంచుకుని తమ కుమార్తెగా చెప్పేదారు.లీలామహేశ్వరికి ఎనిమిది మంది అక్కాచెల్లెళు , నలుగురు అన్నదమ్ములు. అతి పెద్ద కుటుంబం కావడంతో ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా లీలామహేశ్వరి పీయూసీ వరకు చదివారు. ఆమె వివాహం చేసుకోలేదు. ఉపా ధ్యాయురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములను ఉన్నత చదువులు చదివించారు. వారికి వివాహాలు జరిపించారు. ఆ తర్వాత ఆమె కూడా ఎంఏ, బీఈడీ పూర్తి చేశారు. మొదట గుంటూరులోని సెయింట్ ఇగ్నీషియస్ బాలికల పాఠశాలలో, ఆ తర్వాత గుంటూరు బ్రాడీపేటలోని శ్రీబండ్లమూడి హనుమాయమ్మ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉత్తమ ఉపా ధ్యాయురాలుగా అవార్డు పొందారు. ఆమె అంత్యక్రియలు మే 16న గుంటూరులోని బొంగరాలబీడు శ్మశానవాటికలో నిర్వహించారు.

## దేశ రాజధాని ఢిల్లీలో బ్రాహ్మణ భవన్! 32గదులు,అద్దెకు ఇవ్వబడుతుంది.



గురూజీ డాక్టర్ గోవింద్ కులకర్ణి గారు మరియు అఖిల భారతీయ సంఘ్ సభ్యులు కలిసి న్యూఢిల్లీలోని కరోల్ బాఘ్లో సాత్విక భోజనంతో కూడిన 32 గదులతో బ్రాహ్మణ భవన్ను ప్రారంభించారని మీకు తెలియజేయడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. న్యూఢిల్లీని సందర్శించే బ్రాహ్మణులందరూ ముందుగా వచ్చిన వారికి ముందుగా కేటాయించే పద్ధతిలో గదులను బుక్ చేసుకోవచ్చు.గదులు విశాలంగా ఉంటాయి మరియు షాపింగ్, రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్, విమానాశ్రయం మరియు పార్లమెంట్ మొదలైన వాటికి కేంద్ర స్థానంలో ఉన్నాయి.**రోజువారీ టారిఫ్ రేటు:** చెక్ అవుట్ మధ్యాహ్నం 12.00 గంటలకు,ఒంటరి వ్యక్తికి రూ: 800,ప్రైవేట్ రూమ్ రూ: 1300,డీలక్స్ రూమ్ రూ: 1600,సూట్ రూమ్ రూ: 2200,చిరునామా: బ్రాహ్మణ భవన్,938/3, ఎలాహి బక్స్ రోడ్, నైవాలా, కరోల్ బాఘ్,న్యూఢిల్లీ,బుకింగ్ల కోసం కాల్ చేయండి,మొబైల్: 7011895100/ 9953090584,***గమనిక;*** విహారయాత్రలు, విమాన టిక్కెట్లు, రైలు రిజర్వేషన్,టాక్సీ సేవలు కూడా మీ బుకింగ్ ప్రకారం మాత్రమే అందుబాటులో ఉన్నాయి. **బ్రాహ్మణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది మరియు ఈ ధరలు బ్రాహ్మణులకు మాత్రమే వర్తిస్తాయి.** ఆత్మీయ బ్రాహ్మణ బంధుమిత్రులు వినియోగించుకోవాలని వారు కోరుతున్నారు.

## మార్కాపురం మార్కేండేయస్వామి దేవస్థాన ఛైర్మన్గా మేడవరం మల్లికార్జునశర్మ నియామకం!

ఆంధ్రప్రదేశ్లోని మార్కాపురం జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని మార్కొండేయస్వామి దేవస్థానంకు ఛైర్మన్గా



మేడవరం మల్లికార్జునశర్మను మే 24వతేదీన ప్రభుత్వం నియమించగా,ఆరోజే ఆయన,పాకలవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కొండే స్వామి మాజీ చైర్మన్ రెంటచింతల మధుసూధనశర్మ,శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థాన పాలకవర్గసభ్యులు అప్పలాచార్యులు,నారాయణ రావు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

**శత్రువులపై విజయానికి గీత ప్రబోధం శ్రేష్ఠమైనది.**

# ఆంధ్ర తొలిముఖ్యమంత్రి ఆంధ్రకేసరి పేరుతో స్ఫూర్తి వనం ఏర్పాటు!



అమరావతి: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కొనియాడారు. టంగుటూరి ప్రకాశంపంతులు వర్ధంతి సందర్భంగా తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మే 20వతేదీన ఆయన చిత్రపటానికి వైఎస్ జగన్మోహన్రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. **ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు స్మృతివనం, విగ్రహం ఏర్పాటుపై వైఎస్ జగన్‌ను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.** దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులలో దక్షిణ భారతావనిలో ప్రకాశం పంతులు అగ్రగణ్యులని, అలాంటి మహనీయుడి జీవిత విశేషాలు భావితరాల వారికి తెలియజేసేలా **రాష్ట్ర రాజధానిలో ప్రకాశం స్మృతివనం, శాసనసభ ప్రాంగణంలో ప్రకాశం పంతులు విగ్రహం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిని తప్పక పరిశీలించి.. అధికారంలోకి రాగానే ఏర్పాటు చేస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు.** దీంతో వైఎస్ జగన్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు జ్వాలాపురం శ్రీకాంత్, ద్రోణంరాజు శ్రీవాత్సవ, రాంపల్లి రవిచంద్ర, పురుషోత్తమ శర్మ, ఈ. క్రిష్ణమాచారి, సీహెచ్. శ్రీనివాసరావు, కె. వెంకట సుబ్బారావు పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు.

**నేటి తరాలకు స్ఫూర్తిదాయకం:** అలాగే ప్రకాశంపంతులుకు నివాళులర్పిస్తూ వైఎస్ జగన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. **'ధైర్యానికి ప్రతీక, నిజాయితీకి మారుపేరు, ప్రజాసేవకు చిర స్మరణీయ చిహ్నంగా నిలిచిన గొప్పనాయకుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. బ్రిటిష్ పాలకుల అణచివేతకు భయపడకుండా, వారి తుపాకులకు తన ఛాతిని ఎదురొడ్డి నిలిచిన ధీరుడు ఆయన. ప్రజల హక్కులకోసం, సమాజ అభ్యున్నతి కోసం ఆయన నడిచిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం.** టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులు అంటూ వైఎస్ జగన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# దేవాదాయ శాఖ పరిధిలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్!

ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ పరిధిలోకి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌ను చేర్చాలని ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడును కోరగా వారు అంగీకరించి, తగు ప్రతిపాదన పంపమనికోరగా, ఆ ప్రతిపాదన పంపబడిందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ఇటీవల ఏబి6ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. బి.సీ. శాఖలో బ్రాహ్మణ కార్పొరేషన్ చేర్చడం వలన ఉన్న ఇబ్బందులను రాష్ట్ర బి.సీ. శాఖ మంత్రితో చర్చించడం జరిగిందని ఆయన చెప్పారు.

*ప్ర: లలితా సహస్రనామస్తోత్రాన్ని పారాయణ చేసేటప్పుడు, అంగన్యాసం, కరన్యాసం చేయాలా? వశిన్యాది వాగ్దేవతలను స్మరించాలా? ఆ దేవతలు ఎవరు?*

**జ :** బాలా, పంచదశి, షోడశి –లాంటి శ్రీ విద్యామంత్రాల ఉపదేశం ఉన్నవారు మాత్రమే ఆ మూలమంత్రాలతో యథావిధిగా అంగన్యాస, కరన్యాసాలు చేయాలి. మంత్రోపదేశం లేనివాళ్ళు న్యాసాలు చేయనక్కరలేదు. ధ్యానశ్లోకాలు చదివి, స్తోత్రపారాయణం చేస్తే చాలు. వశిన్యాది వాగ్దేవతలను స్మరించడం మంచిది. వారివల్లనే ఆ మహాస్తోత్రం లభించంది కనుక– వారు ఋషి స్థానీయులు. వారి పేర్లు. **1.వశిని, 2. కామేశ్వరి, 3.మోదిని, 4 విమల, 5.అరుణ 6. జయిని, 7.కౌళిని, 8. సర్వేశ్వరి.** **'అ'** వర్గము', **'క'** వర్గము, **'చ'** వర్గము, **'ట'** వర్గము, **'త'** వర్గము, **'ప'** వర్గము, **'య'** వర్గము, **'శ'** వర్గము అనే ఎనిమిది వర్గాల అక్షరాలకు ఈ (సర్వానందమయ చక్రం) నుండి మూడవదైన అష్టత్రికోణ చక్రం (సర్వరోగహర చక్రం) వీరి స్థానం. లలితా సహస్రనామ స్తోత్రం చదివే ముందు– **"వశిన్యాదిభ్యో వాగ్దేవతాభ్యో ఋషిభ్యోనమః – శ్రీ లలితా మహా త్రిపుర సుందరీ దేవతాయైనమః..."** అని నమస్కరించడం శ్రేష్ఠం. **('ఋషిపీఠం' నుండి సేకరణ)**

గీతను చదవడం మహాభాగ్యం. పూర్వజన్మ సుకృతం.

# గిరిప్రదక్షిణ ఆంతర్యం ఏమిటి?




గిరి ప్రదక్షిణ ఎందుకు చేస్తారు?పరమార్థమేంటి? లోకల్ టెంపుల్స్‌లో ఎందుకీ ట్రెండ్? గిరి ప్రదక్షిణ అనేది కేవలం ఒక నడక కాదు, అది ప్రకృతిని దైవంగా భావించి చేసే ఒక గొప్ప ఆధ్యాత్మిక యాత్ర.ఈ మధ్య కాలంలో అరుణాచలం, సింహాచలం తరహా లోనే ఇంద్రకీలాద్రి(విజయవాడ), యాదగిరి గుట్ట వంటి క్షేత్రాల్లో కూడా గిరి ప్రదక్షిణలు ప్రాచుర్యం పొందుతున్నాయి.

**మొదటి గిరి ప్రదక్షిణ ఎక్కడ జరిగింది?**

**'గిరి'** అంటే కొండ.. **'ప్రదక్షిణ'** అంటే దైవాన్ని కుడివైపు ఉంచుకుని చుట్టూ తిరగడం. అంటే పవిత్రమైన కొండను లేదా దేవాలయం ఉన్న పర్వతాన్ని భక్తితో చుట్టి రావడమనే గిరి ప్రదక్షిణ అంటారు. పురాణాల ప్రకారం.. గిరి ప్రదక్షిణకు ఆద్యుడు వినాయకుడు. శివపార్వతులు లోకమంతటినీ చుట్టి రమ్మని కుమారస్వామి, వినాయకుడికి పోటీ పెట్టినప్పుడు.. వినాయకుడు తన తల్లిదండ్రులైన పార్వతీపరమేశ్వరుల చుట్టూ ప్రదక్షిణ చేసి ముల్లోకాలను చుట్టిన ఫలితాన్ని పొందుతాడు. **'పర్వతం'** అంటే పరమశివుడి రూపం (స్థావర లింగం) అని శాస్త్రం చెబుతుంది. అందుకే అరుణాచలం (తిరువణ్ణామలై) లోని పర్వతాన్ని శివరూపంగా భావించి చేసే ప్రదక్షిణే ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన, మొదటి గిరి ప్రదక్షిణగా పేరొందింది. అందుకే అరుణాచలం గిరిప్రదక్షిణకు విదేశాల నుంచీ కూడా భక్తులు వస్తుంటారు. పైగా.. గిరిప్రదక్షిణ చేస్తే తాము అనుకున్నవి జరుగుతాయని విదేశీయులు కూడా నమ్ముతున్నారు.

చరిత్ర, పురాణ ప్రస్తావనల ప్రకారం ప్రపంచంలో అత్యంత ప్రసిద్ధ గిరి ప్రదక్షిణ సంప్రదాయం తమిళనాడులోని అరుణాచలేశ్వర ఆలయం వద్ద విస్తృతంగా స్థిరపడింది. అరుణాచలం కొండను స్వయంగా పరమశివుడి అగ్నిలింగ స్వరూపంగా భావిస్తారు. ఈ కొండ చుట్టూ సుమారు 14 కి.మీ. నడిచి చేసే ప్రదక్షిణను **"గిరివలం"**అంటారు. ప్రతీ నెల పౌర్ణమి తిథి రాత్రి వేళలో లక్షలాది మంది భక్తులు గిరిప్రదక్షిణకు తరలివస్తారు.

రమణ మహర్షి కూడా అరుణాచల గిరి ప్రదక్షిణ మహిమ గురించి ఎన్నోసార్లు చెప్పారు. ఆయన మాటల్లో, **"అరుణాచలాన్ని ధ్యానించడం, దర్శించడం, ప్రదక్షిణ చేయడం.. ఇవే ముక్తికి మార్గాలు"** అని భక్తులు నమ్ముతారు. అయితే మూల భావన మాత్రం ఇంకా ప్రాచీనమైనదనే చెప్పాలి. వేదకాలం నుంచే పర్వతారాధన ఉంది. స్కాంద పురాణం, శివ పురాణం వంటి గ్రంథాల్లో పర్వతాలు దైవక్షేత్రాలుగా వర్ణించారు.

**పౌర్ణమి నాడే ఎందుకు చేస్తారు?**

సనాతన ధర్మంలో కొండలు, నదులు, చెట్లు దైవ స్వరూపాలు. కొండలపై అరుదైన మూలికలు, వృక్షాలు ఉంటాయి. గిరి ప్రదక్షిణ చేసే సమయంలో ఆ గాలి పీల్చడం వల్ల శరీరానికి ఆరోగ్యం లభిస్తుంది. భగవంతుడి చుట్టూ తిరగడం అంటే **"నా జీవితానికి కేంద్ర బిందువు దైవమే"** అని ఒప్పుకోవడం. నడక ద్వారా శరీరాన్ని కష్టపెట్టడం (తపస్సు) వల్ల మనసులోని వికారాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. గిరి ప్రదక్షిణ వల్ల కలిగే ప్రయోజనాలపై భక్తులకు గట్టి నమ్మకం ఉంది. పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ చేస్తే మనసులోని కోరికలు నెరవేరుతాయని, ముఖ్యంగా గ్రహ దోషాలు తొలగిపోతాయని నమ్ముతారు. గిరి ప్రదక్షిణలో మౌనం లేదా దైవ నామస్మరణ ముఖ్యం. ఇది ఒత్తిడిని తగ్గించి మానసిక స్థైర్యాన్ని ఇస్తుంది. కిలోమీటర్ల మేర నడక వల్ల రక్తప్రసరణ మెరుగుపడి, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే దీన్ని ఒక రకమైన కాయకల్ప చికిత్సగా కూడా అభివర్ణిస్తారు.

శాస్త్రం ప్రకారం **"చంద్రమా మనసో జాతః"** అంటే చంద్రుడు మనస్సుకు కారకుడు. పౌర్ణమి రోజున చంద్రుడు షోడశ కళలతో నిండుగా ఉంటాడు. ఈ సమయంలో చంద్రుడి కిరణాల ప్రభావం వల్ల భూమిపై ఉన్న జీవుల మనస్సు అత్యంత క్రియాశీలంగా ఉంటుంది. ఆ సమయంలో దైవచింతనతో చేసే గిరి ప్రదక్షిణ మనసులోని ఆందోళనలను తొలగించి, అద్భుతమైన ప్రశాంతతను ఇస్తుంది. పురాణాల ప్రకారం పౌర్ణమి తిథి నాడు సిద్ధ పురుషులు, అదృశ్య రూపంలో దేవతలు

*మిగతా ప్రక్క పేజీలో. ..*

**మానవుని బలహీనలను రూపుమాపి వీరత్వం అమృతం ఇచ్చేది భగవద్గీత.**

*14వ పేజీ తరువాయి...*

గిరి ప్రదక్షిణ చేస్తారని భక్తుల నమ్మకం. ఆ సమయంలో మనం కూడా ప్రదక్షిణ చేయడం వల్ల వారి ఆశీస్సులు లభిస్తాయని, మన కష్టాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు.

**ఇప్పుడు ఎందుకు ఇంత ఆదరణ పెరుగుతోంది?** ఒకప్పుడు గిరి ప్రదక్షిణ అంటే కేవలం అరుణాచలానికే పరిమితం అనే భావన ఉండేది. కానీ ఇప్పుడు.. నిక క్షేత్రాల ప్రాముఖ్యత: భక్తులు తమకు అందుబాటులో ఉన్న శక్తిపీఠాలు (విజయవాడ దుర్గమ్మ), నరసింహ క్షేత్రాల (యాదగిరిగుట్ట, సింహాచలం) పర్వతాలను కూడా పవిత్రంగా భావిస్తున్నారు. పర్వతాన్ని దైవంగా భావించే **'అద్వైత'** భావన సనాతన ధర్మంలో **"స్థావరాణాం హిమాలయః"** అని భగవద్గీతలో కృష్ణ పరమాత్మ చెప్పినట్లు.. కదలని వాటిలో తాను హిమాలయాన్ని అని చెబుతారు. అంటే ప్రతి పర్వతం ఒక దైవ స్వరూపం. అరుణాచలంలో కొండనే శివుడిగా ఎలా కొలుస్తారో, అలాగే ఇంద్రకీలాద్రిని శక్తి స్వరూపంగా, యాదగిరిగుట్టను విష్ణు స్వరూపంగా భక్తులు భావిస్తున్నారు. ఈ అవగాహన పెరగడం వల్లే భక్తులు ఆలయం లోపల విగ్రహ దర్శనంతో పాటు, ఆ పర్వతం చుట్టూ తిరగడానికి ఆసక్తి చూపుతున్నారు.

చాలామంది భక్తులు అరుణాచలం వెళ్లి వచ్చిన తర్వాత అక్కడ పొందిన మానసిక ప్రశాంతతను, అనుభూతిని తమ స్థానిక క్షేత్రాల్లో కూడా వెతుక్కుంటున్నారు. అరుణాచలం వెళ్లలేని వారు, తమ ఇష్ట దైవం కొలువైన కొండ చుట్టూ తిరగడం ద్వారా అదే ఫలితం లభిస్తుందని నమ్ముతున్నారు. ఇది ఒక రకమైన **'ఆధ్యాత్మిక చైతన్యం'** (Spiritual Awakening) అని చెప్పవచ్చు.గిరి ప్రదక్షిణలు ఇప్పుడు ఒక 'కమ్యూనిటీ ఈవెంట్' లాగా మారుతున్నాయి. వందల, వేల మందితో కలిసి నామస్మరణ చేస్తూ నడవడం వల్ల భక్తులలో ఒక రకమైన సానుకూల శక్తి (ౡశీంఙఅజవ జుఅవతీస్త్రవ) ఏర్పడుతుంది. ఈ సామూహిక ప్రార్థన వల్ల వ్యక్తిగత ఒత్తిడి తగ్గి, సమాజంతో అనుసంధానం ఏర్పడుతుందనేది సైకాలజీ నిపుణుల అభిప్రాయం.వందలాది మందితో కలిసి నడవడం వల్ల భక్తి భావం పెరగడమే కాకుండా, ఒక సామాజిక ఐక్యత ఏర్పడుతోంది.ఉరుకుల పరుగుల జీవితంలో ఇలాంటి ఆధ్యాత్మిక నడకలు మెడిటేషన్ లాగా పనిచేస్తుండటంతో యువత కూడా దీనికి ఆకర్షితులవుతున్నారు.

**గిరి ప్రదక్షిణ ఎలా చేయాలి?** శాస్త్రం ప్రకారం గిరి ప్రదక్షిణ చేసేటప్పుడు కొన్ని నియమాలు పాటించాలి. భూమి నుంచి వచ్చే శక్తిని గ్రహించడానికి వీలైతే చెప్పులు లేకుండా నడవాలి. కుడి వైపు నుంచే: ఎప్పుడూ కొండ మనకు కుడి వైపు (సవ్య దిశ) ఉండేలా ప్రదక్షిణ చేయాలి. గర్భవతి అయిన స్త్రీ ఎంత నెమ్మదిగా నడుస్తుందో, అంత నెమ్మదిగా భగవంతుడిని స్మరిస్తూ నడవాలి. గిరి ప్రదక్షిణ అంటే కేవలం కొండ చుట్టూ తిరగడం కాదు, మనలోని దైవత్వాన్ని మనం వెతుక్కునే ఒక అంతర్మథన యాత్ర. అందుకే ఇప్పుడు ప్రతి క్షేత్రంలోనూ భక్తులు దీనికి నీరాజనం పడుతున్నారు.

## ధర్మమే జయిస్తుంది

ధర్మ అనుసరించే వాళు హాయిగా జీవించటం మనం ఈ కాలంలో కూడా ఇప్పటికి చూస్తూ ఉంటాం ధర్మమార్గాన్ని అనుస రించే వాళ్లు జీవితంలో కష్టాలను ఎదుర్కొనటం,అధర్మమార్గాన్ని ఉంటారు.అయితే వారు ఒక ముఖ్యవిషయాన్ని గ్రహించాలి. ధర్మ మార్గాన్ని అనుసరించే వారికి కాబట్టి,కష్టాలను తెచ్చే ధర్మమార్గాన్ని ఎందుకు అనుసరించాలని కొందరు నన్ను అడుగుతు అనుభవి స్తారు.అలాగే అధర్మమార్గంలో నడిచేవానికి సుఖం తాత్కాలికమే.చివరికి అతనికి వచ్చిన కష్టాలు చివరికి సుఖాన్నే అందిస్తాయి. అంటే కష్టాలు తొలగిపోయి సుఖాన్నే దుఃఖం తప్పదు.దీనికి ఒక చక్కని ఉదాహరణ... శ్రీరామచంద్రుడు అరణ్యవాస సమయంలో అనేక కష్టాలు అనుభవించాడు.చివరికి రావణుని సంహరించి అయోధ్యారాజ్యాన్ని ఏలుతూ మహాచక్రవర్తిగా కీర్తిప్రతిష్ఠలను సంపాదించుకొన్నాడు. తద్విరుద్ధంగా రావణుడు మొదట్లో సుఖాన్ని పొందినా చివరికి రామునిచేత చంపబడ్డాడు. శాశ్వతంగా అపకీర్తి కూడ వచ్చింది. అందువలన ధర్మమొక్కటే జయిస్తుంది. అధర్మం తప్పకుండా అపజయాన్ని పొందుతుంది. ధర్మాన్ని ఎప్పటికీ అధర్మం జయించలేదు. సత్పురుషునికి వచ్చే కష్టం, దుర్మార్గునికి వచ్చే సుఖం తాత్కాలికం.అందువలన పరిస్థితులను పైపైన చూసి ధర్మాధర్మముల ప్రభావాన్ని అంచనా వేయకూడదు. ఈ విషయాన్ని మనస్సులో ఉంచుకొని అందరూ అధర్మాన్ని త్యజించి, ధర్మమార్గాన్నే అనుసరించెదరుగాక. ***ప్రేయో దురంతపర్యంతాః సంపదోపి దురాత్మనామ్ భవంతి హి సుఖోదర్కాః విపదో పి మహాత్మనామ్*** దుర్మార్గుడు అనుభవించే సుఖం చివరికి దుఃఖంతోనే ముగుస్తుంది. మొదట్లో వచ్చే కష్టాలు, దుఃఖమూ మహాత్ముని విషయంలో సుఖంగానే ముగుస్తాయి. -జగద్గురు శ్రీశ్రీ విధుశేఖరభారతీ మహాస్వామివారు

**ధైర్యమే విజయం పిరికితనమే మరణం గీతను ఆశ్రయించు.**

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో.ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ షేర్ హోల్డర్లకు శుభవార్త!

**"ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థకు** అనంబంధ సంస్థ అయిన **"ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ"** రెండు ఆర్థిక సం။లకు (2024-25, 2025-26)రి సంబంధం రూ. 113.01 కోట్లు రుణాలు బ్రాహ్మణులకు వివిధ అవసరాలకు మంజూరు చేయడం జరిగిందని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 26.10.2016 అప్పటి,ఇప్పటి ముఖ్యమంత్రివ నాలా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించబడిన **"ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో.ఆపరేటివ్ క్రెడిట్ సొసైటిలో** 80,983 మంది సభ్యులతో, 17 బ్రాంచీలతో కొనసాగుతూ రాష్ట్రంలోనే సహకార పరపతి సంఘాల్లో అత్యధిక సభ్యత్వం గల సహకార పరపతి సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని ఆయన తెలిపారు. 31.03.2026 నాటి సొసైటీ నికర డిపాజిట్లు రూ.64.30 కోట్లకు చెరుకున్నాయని, మహిళాసాధికారత కోసం **"అరుంధతి'** గ్రూపు కింద 2202 గ్రూపులకు (6606 మందికి) రూ.23.21కోట్లు,**"వశిష్ఠ"** గ్రూపు రుణాల క్రింద పురుషుల స్వయంఉపాధికై 988 గ్రూపులకు(2964 మందికి) రూ.10.32 కోట్లు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంజూరు చేయబడిందని ఆయన వివరించారు.

**ఒన్ ఫ్యామిలీ-ఒన్ ఎంటర్ప్రెన్యూర్'**ను ప్రోత్సహించడంలో భాగంగా **"బ్రాహ్మణ బిజినెస్ రుణ పథకం"** క్రింద 513 మంది సుభ్యులకు రూ.12.91 కోట్లు రుఆలుగా మంజూరు చేయబడిందని, పురోహితులు, అర్చకుల ఆర్థిక అవసరాలపై **'పురోహితమిత్ర ఋణ పథకం"** క్రింద 736 గ్రూపులకు(2936 మంది సభ్యులకు) రూ.17.36కోట్లు రుణాలు మంజూరు చేయబడిందని ఆయన పేర్కొన్నారు..

సొసైటీ సభ్యుల ఇళ్ళ తనఖాపై **'మార్టిగేజ్ ఋణాల"**క్రింద 135 మంది సభ్యులకు రూ.1853 లక్షలు,**సత్యదేవా సేవా మిత్ర పథకం** క్రింద 20మంది వ్రత పురోహితులకురూ.80.50లక్షలు,**శ్రీవారి సేవా మిత్ర పథకం క్రింద** 78మంది శ్రీతిరుమల వేంకటేశ్వర స్వామి లడ్డూ పోటు పర్కర్లకు రూ.595.00లక్షలు, **"అర్చకమిత్ర పథకం క్రింద** 6ఏ మరియు 68 దేవాలయాలలో పనిచేసే 27మందికి అర్చకులకు రూ.124.45లక్షల ఋణాలు మంజూరు చేయబడిందని బుచ్చి తెలిపారు.అలాగే **బంగారు ఋణాలపై** 414మంది సభ్యులకు రూ.545.43లక్షలు **ఫైనాన్స్ ఋణాల క్రింద** ఆరుమంది సభ్యులకు రూ.399.00లక్షలు.**విద్యాఋణాల క్రింద** 25మంది సభ్యులకు రూ.61.50లక్షలు,**వాహన ఋణాల క్రింద** ముగ్గురికి రూ.57.34లక్షలు ఋణాలుగా మంజూరుచేయబడిందని ఆయన వివరించారు. **వృత్తి నిపుణ పథకంలో** భాగంగా **"ఆచార్య మిత్ర పథకం"**329మంది టీచర్లకురూ.234లక్షలు,**సమాచార మిత్ర పథకం క్రింద** జర్నలిస్టులుగా పనిచేస్తున్న 49మందికిరూ.35.50లక్షలు ఋణంగామంజూరు చేసినట్లు ఛైర్మన్ తెలిపారు. సొసైటీ 31.03.2026 నాటికి సభ్యులకు రూ.125.79కోట్లు నికర ఋణాలు పంపిణీ చేయడం జరిగిందని,ఈ **ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక సంవత్సరం సభ్యత్వం కల్గిన సభ్యులకు(18-59 సం။ల మధ్య) ఎటువంటి ప్రీమియం వసూలు చేయకుండా రూ.50లక్షల ఇన్సూరెన్స్ కల్పించబడిందని చెప్పారు.**

**సంఘ సభ్యులు షేర్ క్యాపిటల్ మీద 2017-18 నుండి 2021-22వరకు (5సం။లకు) వడ్డీ/డివిడెండ్** క్రింద **రూ.8.18కోట్లు పంపిణీచేయనున్నది. 2017-18సం။కు సభ్యుల వాటాధనంపై 1శాతం, 2018-19 నుండి 2021-22వరకు 6శాతం వడ్డీ/డివిడెండ్ చెల్లించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా సంఘం** బ్రాంచి **నందు ఎస్.బి.అకౌంట్ కలిగి ఉన్న 12,677మంది సభ్యులకు రూ.23.32లక్షలు వారి అకౌంటుకు** క్రెడిట్ **చేయడం జరిగిందని తెలిపారు.** బ్రాంచి **నందు ఎస్.బి.అకౌంట్ లేని సభ్యులకు** బ్రాంచ్ **నందు అకౌంట్ ఓపన్ చేసుకొని డివిడెండ్/వడ్డీని (2017-18 నుండి 2021-22వరకు) పొందవలసిందిగా సూచిస్తున్నారు. 2022-23 నుండి 2025-26 వరకు) వడ్డీ/డివిడెండ్ సెప్టెంబరు 26లోగా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. ఇప్పటివరకు డివిడెండ్, వడ్డీ రూ.8.18 కోట్లుగా** ప్రకటించింది.

**31.3.2027 నాటికి సొసైటీ ఒక లక్ష సభ్యత్వం మరియు రూ.100కోట్ల రూపాయలు ఋణాలు పంపిణీ లక్ష్యంగా తీసుకున్నదని తెలిపారు. రాష్ట్రంలో నివసించే** ప్రతి బ్రాహ్మణుడు **సంఘ సభ్యత్వం తీసుకోవాలని,** బ్రాహ్మణుల **ఆర్థిక అవసరాలు తీర్చుకోడానికి** ప్రభుత్వ **ఎల్లవేళలా సిద్ధంగా ఉందని కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చిరాం**ప్రసాద్ **తెలిపారు.**

**యుద్ధభూమిలో కూడ దైవస్మరణ మరచిపోవద్దు.**

## మతపరమైన పథకాలు బంద్,ఇమామ్లు, పూజారులకు వేతనాలు నిలుపుదల! జూన్ 1 నుంచి మహిళలకు ఫ్రీబస్సు- బెంగాల్ సర్కార్ నిర్ణయం



నెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయ:

కోలకత్తా: పశ్చిమ బెంగాల్లో సీఎం సువేందు అధికారి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఇటీవల క్యాబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకుంది. జూన్ నుంచి **మతం ఆధారంగా ఉన్న సంస్థలకు ప్రభుత్వ సహాయం పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించింది.** సమాచారం,సాంస్కృతిక వ్యవహారాల శాఖ, మైనారిటీ వ్యవహారాలు, మదర్సా విద్యా శాఖల కింద నడుస్తున్న మతం ఆధారిత సంక్షేమ కార్యక్రమాలు మే నెలాఖరుతో ముగుస్తాయి. ఈ నేపథ్యం లో ఇమామ్లు, పూజారులకు ఇప్పటిదాకా ఇస్తున్న వేతనాన్ని ఇకపై చెల్లించరు. ఈ నిర్ణయం తర్వాత మహిళలకు రెండు ముఖ్య సంక్షేమపథకాలు ప్రకటించారు. **జూన్ ఒకటవ తేదీ నుంచి అన్నపూర్ణ పథకం అమలులోకి వస్తుంది. దీని కింద అర్హత ఉన్న మహిళలందరికీ ప్రతి నెలా మూడు వేల రూపాయలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. అదే రోజు నుంచి రాష్ట్ర ప్రభుత్వ బస్సుల్లో మహిళ లందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారు.**

## మూడువేల సంవత్సరాల నాటి అనంత పద్మనాభస్వామి విగ్రహం



7800 కిలోల స్వచ్ఛమైన బంగారం, 780,000 వజ్రాలు మరియు 780 క్యారెట్ల వజ్రాలతో 3000 సంవత్సరాల నాటి అనంత పద్మనాభస్వామి విగ్రహం 3000 సంవత్సరాలకు పైగా పురాతనమైనదిగా చెబుతారు. దీని ప్రస్తుత విలువ కొన్ని వేల లక్షల కోట్లు అని, దీని ధరను అంచనా వేయలేమని సదాపతిలు, ఆధునిక నిపుణులు చెప్పారని అంటున్నారు. ఫ్రాన్స్ నుంచి ఆహ్వానం పలికిన నిపుణుల బృందం ఆశ్చర్యపోయి లెక్కలేనంత మొత్తంతో వెనుదిరిగిన సంగతి తెలిసిందే. దీన్ని మన కళ్లతో చూడడం గొప్ప అదృష్టంగా భావించాలి. వ్యక్తిగతంగా వెళ్లలేని వారు ఈ వీడియో ద్వారా చూసి ప్రయోజనం పొందగలరు. ఎలా అంటే నందల్ స్వామిని, దేవుడిని చూడలేనప్పుడు ఆయన బొమ్మ లేదా విగ్రహం పెట్టి పూజిస్తాం.

## వికాస మంత్రాలు




తప్పుల్ని దిద్దుకునే మార్గంలో మానవుడు రెండు తప్పులు మాత్రమే చేయగలడు.

1.పయనాన్ని పూర్తిచేయక పోవడం.

2.పయనాన్ని అసలే.. ఆరంభించకపోవడం.

## అశాంతికి ఆరు కారణాలు:

సుప్రసిద్ధ రోమన్ తత్వవేత్త సిసిరో కొన్ని వందల ఏళ్లక్రితమే చెప్పిన ఈ విషయాలు నేటికీ పచ్చి నిజాలే! సహజంగా మానవులు ఆరు తప్పిదాలు చేస్తూ అశాంతికి లోనవుతుంటారు! అవి ఏవంటే..

0.ఇతరులను అణగదొక్కడమే స్వీయ అభివృద్ధికి మార్గం అనే భ్రమలో బతకడం.

0.మార్చలేని లేదా సరిదిద్దలేని విషయాలను గురించి అతిగా చింతించే స్వభావం ఉండడం.

0.తన బలాలు,బలహీనతల గురించి పూర్తి అవగాహనను పెంచుకోక పోవడం.

0.అప్రధానమైన విషయాలను పట్టించుకోకుండా ఉండలేకపోవడం.

0.మనోబలాన్ని పెంచుకోవడాన్ని,మానసిక వికాసాన్నీ విస్మరించడం, జ్ఞానాన్ని ఆర్జించడాన్ని అలవాటుగా మార్చుకోకపోవడం.

0.మనలాగే అందరూ.. విశ్వసించాలనీ,జీవించాలనీ కోరుకోవడం, అందుకు ప్రయత్నించడం.

తప్పులు తెలిశాయిగా,మార్పుకై ముందుడుగు వేద్దాం.కదలండి!!

విజయానికి దైవకృప కీర్తిని తెచ్చి పెట్టేది భగవద్గీత.


బ్రాహ్మణుల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.353 కోట్లు

# ఏ.పి.బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ఇచ్చిన రూ.23కోట్లకు సంక్షేమ పథకాలు ఏవీ?

బ్రాహ్మణుల సంక్షేమానికి బడ్జెట్లో రూ.353 కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంట్లో గతంలో జగన్ ప్రభుత్వం నవరత్నాల్లో బ్రాహ్మణ సామాజికవర్గాన్ని కలిపి సంక్షేమ పథకాలు ఇచ్చినట్లుగానే,ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా ఈ బడ్జెల్ కేటాయింపులో సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా బ్రాహ్మణ సామాజికవర్గంకు అందజేస్తున్నందుకు గాను రూ.353కోట్లలో 330కోట్లు తిరిగి ప్రభుత్వమే జమ వేసుకోగా, ఇక మిగితింది కేవలం రూ.23కోట్లు. ఈ రూ.23కోట్లతోనైనా బ్రాహ్మణసామాజిక వర్గానికి అవసరమయ్యే పథకం ఇంతవరకు ఒక్కటీ ప్రారంభం కాలేదు. బహుశా ఈ పైకం బ్రాహ్మణ కార్పొరేషన్ యం.డి,చైర్మన్ మరియు డైరెక్టర్ల గౌరవవేతనాలకు,అలవెన్సులకు ఖర్చుపెడ్తారేమో. ఇందుకేనా పేద బ్రాహ్మణుడు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ ఏడాదిన్నరగా చేస్తే,ఫలితం అభించలేదని వాపోతున్నారు.గరుడ పథకం ఇదోగో,అదుగో అన్నారు. అదీ అతీ గతీ లేదు.

# తెలంగాణబ్రాహ్మణ పరిషత్ విదేశీ విద్య నిధులు విడుదలచేయాలి

తెలంగాణలో విదేశీ విద్యా పథకం బకాయి నిధులు రూ.48 కోట్లను వెంటనే విడుదల చేయాలని గ్లోబల్ బ్రాహ్మిణ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గిరిప్రసాద్శర్మ డిమాండ్ చేశారు. రామానుజ స్కూల్ ఫీజు పథకం పెండింగ్ నిధులను విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలోని వేలాది మంది పేద బ్రాహ్మణ కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. ఇటీవల కాచిగూడలో బ్రాహ్మణ సంఘాల నేతలు చింతపల్లి మంగపతిరావు, వక్కలంక శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు, వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్యం బకాయి నిధుల విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో మాట్లాడాలని కోరారు. తమ సమస్యల పరిష్కా రానికి జిల్లాల నుంచి నగరంలోని బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్యాలయానికి రాలేని వారి కోసం మొబైల్ యాప్ సేవలను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు

# భార్య మృతిని తట్టుకోలేక..కొడుకుతో కలిసి అర్చకుడి ఆత్మహత్య

## తాను పని చేసే ఆలయ కోనేరులో దూకి బలవన్మరణం


లక్ష్మీనర్సింహాచార్యులు, పవన్ కుమారాచార్యులు(ఫైల్)

లింగాలమణపురం మే 22 : భార్య మరణాన్ని తట్టుకోలేక పోయిన ఓ అర్చకుడు.. ఘటన మానసిక ఎదుగుదల లేని తన కుమారుడితో కలిసి ఆత్మహత్య వేసుకున్నారు. పురోహితుడిగా తాను నిత్యం పూజలు చేసే ఆలయంలోని కోనేరులోనే దూకి ఇటీవల జలవన్మరణానికి పాల్పడ్డారు. తండ్రి. కొడుకుల మృతదేహాలు కొనేరులో తేలియాడడంతో ఈ విషాదకర లక్ష్మీనర్సింహాచార్యులు, జనగామ జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జనగామ్ జిల్లా లింగాల మణపురం మండలం బండ్లగూడెంకు చెందిన వరయూరు లక్ష్మీనర్సింహాచార్యులు(51) తమ గ్రామ శివారులోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 20ఏళ్లుగా పూజారిగా పనిచేస్తున్నారు. మానసిక ఎదుగుదల లేని లక్ష్మీనర్సింహాచార్యుల ధుమాగుడు పదనకుమారాచార్యులు(25) తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. అయితే, లక్ష్మీనర్సింహాచార్యులు భార్య శ్రీదేవి అనారోగ్యానికి గురై ఏప్రిల్ 16న మరణించారు. భార్య మరణించడం, కుమారుడు మానసిక ఎదుగుదల లేనివాడు కావడంతో నర్సింహాచార్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు భార్య చనిపోయినప్పటి నుంచి తన జీవితం వ్యర్థమని ఎప్పటికైనా కొడుకుతో కలిసి దేవుడి సన్నిధిలోని నీటి గుండంలోనే దూకి ఆత్మహత్య చేసుకుంటామని స్థానికులతో చెప్పేవాడు. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం ఆలయ కొనేరులో దూకి ఆత్మ హత్య చేసుకున్నారు. తండ్రీకొడుకుల మృతదేహాలు కోనేరులో పైకి తేలాయి. పంచాయతీ అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన లింగాలఘణపురం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కాగా, లక్ష్మీనర్సింహాచార్యులు ఉల్లి కూడా 15 ఏళ్ల క్రితం ఇదే నీటి గుండంలో దూకి ఆత్మహత్య చేసుకున్నారని స్థానికులు తెలిపారు.

నిత్యజీవితమే కురుక్షేత్రము నీవే అర్జునుడవు గురువు గీత.

# మంత్రం పవిత్రత ,సంప్రదాయాన్ని మార్చే అధికారం ఉందా?

మంత్రం అనేది సాధారణ పదాల సమాహారం కాదు. అది శబ్దం, భావం, ఉచ్చారణ, సంప్రదాయం, గురుపరంపర. ఈ అన్నింటి సమ్మేళనం. ముఖ్యంగా వేదసంబంధమైన మంత్రాలలో ప్రతి అక్షరానికి, ప్రతి స్వరానికి, ప్రతి విరామానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంటుంది. అందుకే మన సంప్రదాయంలో మంత్రాన్ని **"రచన"**గా కాకుండా **"శ్రుతి"**గా చూశారు. అంటే అది ఎవరో తమ ఇష్టానుసారం సృష్టించినది కాదు; గురువుల ద్వారా తరతరాలకు యథాతథంగా అందించబడిన పవిత్ర శబ్దరూపం.

మంత్రం యొక్క శక్తి కేవలం దాని అర్థంలోనే ఉండదు. దాని శబ్దరూపంలో కూడా ఉంటుంది. ఒకే పదం తప్పుగా పలికినా, ఒక అక్షరం మారినా, ఒక పదం తీసివేసినా, దాని అసలు నిర్మాణం మారిపోతుంది. అందువల్ల మంత్రాన్ని మార్చడం అనేది కేవలం భాషాపరమైన మార్పు కాదు; అది ఆధ్యాత్మిక నిర్మాణానికే మార్పు చేసినట్లవుతుంది. అందుకే మన పెద్దలు మంత్రాలను ఎప్పుడూ గురుముఖంగా నేర్చుకోవాలని, యథావిధిగా పఠించాలని చెప్పారు.

ఏదైనా భక్తి గీతం, స్తోత్రం, నామావళి లేదా సంగీతాత్మక చాంట్ రూపంలో ఎవరికైనా దేవుని నామాలను పాడే స్వేచ్ఛ ఉంటుంది. భక్తి మార్గంలో భగవంతుని అనేక నామాలతో స్తుతించడం సహజం. ఒక కవి తన భక్తితో కొత్త స్తోత్రం రాయవచ్చు. ఒక గాయకుడు దేవుని పేర్లతో పాట పాడవచ్చు. ఒక గురువు తన అనుభూతి ప్రకారం ఒక ధ్యాన వాక్యాన్ని ఇవ్వవచ్చు. ఇవన్నీ భక్తి వ్యక్తీకరణలు. కానీ అవి అసలు వేదమంత్రానికి సమానం కావు.

ఇక్కడే ముఖ్యమైన తేడా గుర్తించాలి. కొత్త భక్తి గీతం రూపొందించడం ఒక విషయం; ఇప్పటికే ఉన్న మంత్రాన్ని మార్చి, దానినే అసలు మంత్రంగా చూపించడం మరో విషయం. మొదటిది భక్తి స్వేచ్ఛ. రెండవది సంప్రదాయ భంగం. శివుని నామాలతో ఒక పాట పాడితే అది భక్తిగీతం కావచ్చు. కానీ రుద్ర సంబంధిత మంత్రంలోని పదాలను తీసివేసి, కొన్ని పదాలు జోడించి, దానిని అదే మంత్రంగా ప్రచారం చేస్తే అది సరైన పద్ధతి కాదు.

ఆధ్యాత్మిక అధికారం అంటే సంప్రదాయాన్ని రక్షించే బాధ్యత, దాన్ని తన ఇష్టానుసారం మార్చే స్వేచ్ఛ కాదు. నిజమైన గురువు సంప్రదాయాన్ని స్పష్టంగా వివరిస్తాడు; అసలు మంత్రం ఏది, భక్తి గీతం ఏది అనే భేదాన్ని కాపాడుతాడు. మంత్రం మార్పు చెందితే అది ఇక అసలు మంత్రం కాదు. అది కొత్త రూపం, కొత్త గీతం, లేదా కొత్త చాంట్ మాత్రమే అవుతుంది. దాన్ని అలా చెప్పడంలో తప్పు లేదు. కానీ **"ఇదే అసలు మంత్రం"** అని చెప్పడమే సమస్య.

మంత్రం విషయంలో భక్తి ఒక్కటే సరిపోదు; శ్రద్ధ, శాస్త్రబద్ధత, యథార్థత కూడా అవసరం. దేవుని పేర్లను పాడటం పవిత్రమే. కానీ వేదమంత్రాన్ని మార్చి పాడటం పవిత్రత కంటే వ్యక్తిగత స్వేచ్ఛకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుంది. భక్తి పేరుతో సంప్రదాయ రూపాన్ని మార్చడం, భవిష్యత్ తరాలకు గందరగోళం కలిగించే అవకాశం ఉంది. ఒకసారి మార్పును అసలుగా అంగీకరిస్తే, తరువాత ఎవరికైనా తమ ఇష్టానుసారం మంత్రాలను మార్చే ధోరణి మొదలవుతుంది.

అందువల్ల తుది నిర్ణయం స్పష్టంగా ఉండాలి. వేదమంత్రాన్ని మార్చడానికి ఎవరికీ ఆధ్యాత్మిక అధికారం లేదు. భక్తి గీతాలు, నామావళులు, సంగీత చాంట్లు రూపొందించవచ్చు; కానీ అవి అసలు మంత్రాలకు ప్రత్యామ్నాయాలు కావు. సంప్రదాయ మంత్రం యథాతథంగా ఉండాలి. మార్చిన రూపం ఉంటే దాన్ని **"భక్తి గీతం"** లేదా **"సంగీతాత్మక రూపం"** అని మాత్రమే చెప్పాలి. మంత్రం పవిత్రతను కాపాడటం అనేది భక్తుని బాధ్యత మాత్రమే కాదు; అది ధర్మాన్ని గౌరవించే ప్రతి ఒక్కరి కర్తవ్యము.

## ప్రబోధసుధాకరము

మానవ జీవితం చాలా గొప్పది. దానిని ఏ సాధనా చేయకుండా వృధా పరచరాదని, భగవత్పాద శంకరులు తమ గ్రంథములో స్పష్ట పరిచారు.

***ఆయుః క్షణలవమాత్రం న లభ్యతే హేమకోటిభిః క్వాపి***
***తచ్చేద్గచ్ఛతి సర్వం మృషా తతః కాధికా హానిః॥***

కర్మానుగుణముగా,ఆయుస్సు ముగిసిన తరువాత కోటి బంగారు నాణెములిస్తానన్నా, ఒక్క క్షణమాత్రపు సమయము కూడా, తిరిగి లభించదు. అటువంటి ఉత్కృష్టమైన ఆయువును సదుపయోగపరచకపోవడం కంటే హాని మరొకటి ఏది లేదు.

–జగద్గురు ఆదిశంకరాచార్యులు

**"యజ్ఞోపవీతం" మన బ్రాహ్మణ పత్రిక అని గర్వంగా చెప్పుకొనేందుకు బ్రాహ్మణులందరూ చందాదారులుగా చేరండి!**


## టీచర్లు కావలెను

గుంటూరులోని మా పాఠశాలలో యల్.కే.జీ నుండి 5వతరగతి వరకు అన్ని సబ్జెక్టులకు **బోధించుటకు మహిళా టీచర్లు కావలెను.** విద్యార్హత 10వ తరగతి పాస్/ఫెయిల్ అయిన వారు కూడా అర్హులే. అనుభవం అవసరం లేదు. **ఉచిత భోజన,నివాస వసతి కలదు.**
వివరాలకు:
సెల్: **9491986972.**
(2)


**జీవితం అశాశ్వతం. నీవు సాధించిన విజయాలే నీకు కీర్తి.**

## దేవతా పూజలలో ఉపయోగించిన పువ్వులను ఎలా విసర్జించాలి?



దేవతా పూజలలో ఉపయోగించిన పువ్వులను నిర్మల్యాన్ని ఏ రకంగా విసర్జించాలి తెలుసుకుందాము.

**శ్రీమద్దేవీభాగవత పురాణే**

***నిర్మల్యం శిరసా వంద్యం నదీతోయే విసర్జయేత్ ।***
***అథవా భూమిగర్తే చ స్థాపయేత్ ప్రయతో నరః ॥***

దేవీ నిర్మల్యాన్ని మొదట భక్తితో కళ్లకు అద్దుకుని (శిరస్సుపై వుంచుకుని), ఆ తర్వాత పవిత్రమైన నదీ జలాల్లో విసర్జించాలి. ఒకవేళ నది లేదా ప్రవహించే జలాశయం అందుబాటులో లేకపోతే, భూమిలో ఒక చిన్న గుంత తీసి అందులో భద్రంగా నిక్షిప్తం (పాతిపెట్టడం) చేయాలి.

**పద్మ పురాణే**

***దేవస్య నిర్మల్యం సర్వం వృక్షమూలేషు నిక్షిపేత్ ।***
***పవిత్రే చ జలే వాపి న కదాచిత్ చతుష్పథే ॥***

దేవుని నిర్మల్య మొత్తాన్ని పవిత్రమైన వృక్షాల (రావి,మర్రి,ఉసిరి లేదా పూల మొక్కల) మొదట్లో వేయాలి లేదా పవిత్ర జలంలో కలపాలి. కానీ,ఎట్టి పరిస్థితుల్లోనూ చతుష్పథే (నాలుగు రోడ్ల కూడలిలో/రహదారులపై) లేదా జనులు నడిచే దారిలో వేయకూడదు.

**శుభలగ్నంలో శ్రద్ధకు పిలుపు – “సావధానాః” అనే మధురమైన మంగళవాక్యం**

మనము వివాహాలకు వెళ్ళినప్పుడు అత్యంత మధురంగా,గంభీరంగా,పవిత్రంగా వినిపించే కొన్ని మాటలు ఉంటాయి. వేద మంత్రాల మధ్యలో,మంగళవాయిద్యాల నాదంలో,పెద్దల ఆశీర్వాదాల మధ్య పండితులు పలికే ఈ వాక్యం అందులో **ముఖ్యమైనది:**

*‘సావధానాః । సుముహూర్తే సావధానాః । శుభలగ్నే సావధానాః ॥”*

ఈ మాటలు వినగానే మనసుకు ఒక పవిత్రమైన అనుభూతి కలుగుతుంది. కాని :

**వాటి అర్థం ఏమిటి?**

ఎందుకు వివాహ సమయంలో ఇవి పలుకుతారు?

ఇవి కేవలం సంప్రదాయ పదాలు మాత్రమేనా, లేక వాటి వెనుక లోతైన భావం ఉందా?

**“సావధానాః”** అంటే **“అందరూ శ్రద్ధగా ఉండండి”, “అప్రమత్తంగా ఉండండి”, “మనస్సును ఒకచోట నిలిపి గమనించండి”** అని అర్థం.

**వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు; రెండు కుటుంబాల కలయిక, రెండు వంశాల అనుబంధం, ఒక కొత్త గృహస్థాశ్రమానికి శుభారంభం. అందుకే ఈ పవిత్ర క్షణంలో అందరూ మనసుపెట్టి ఉండాలని పండితులు**

## ప్రయోజనమాశించే మానవుడు ఏ పనికైనా వెనుకాడడు

మనిషి ఏ పని చేసినా, ఏదో ఒక ఉద్దేశంతోనే చేస్తాడు. ఏ ప్రయోజనం లేకుండ పనిలో మనస్సు పెట్టలేడు. జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులవారు ఇలా అన్నారు, *“క్రియాకారణం కామస్స్యాత్, ప్రవర్తకత్వాత్”* మనిషి ఏదో ఒక కోరికతోనే పనిచేస్తాడని, తాను కోరిన కోరిక తీరగానే అతనికి సుఖం కలుగుతుందనీ, కోరిక తీరకపోతే దుఃఖం కలుగుతుందనీ అందరికీ అనుభవంలో ఉన్న విషయమే. తిరిగి తిరిగి కోరికను సాధించుకోడానికి ప్రయత్నిస్తున్నా ఎదురుదెబ్బలు తింటూ పోతుంటే చిత్త భ్రష్టులవుతారు. కోరికలను సాకారం చేసుకోవటానికై కల్పోక్త, పురాణోక్త, విధానాలను పాటిస్తూ, ఉపవాస మౌనాదులను అనుష్ఠిస్తూ తీర్థయాత్రలు చేస్తూ వ్రతాలను ఆచరిస్తూ ఉండటమే చిత్తాన్ని సుస్థిర పరచుకోవడానికి చక్కటి ఉపాయం.

– జగద్గురు శ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి

**గీత నిత్యచైతన్యంగా ముందుకు సాగిపొమ్మంటుంది.**

# మనిషికి మూడు దుఃఖాలు. అవి ఏమిటి?

మనిషికి దుఃఖం ఎందుకు కలుగుతుంది? దాన్ని నివారించే మార్గం ఏదైనా ఉందా? అనే ప్రశ్నలకు సమాధానం కావాలంటే ముందుగా అసలు దుఃఖమంటే ఏంటో తెలియాలి. దాని స్వరూప స్వభావాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవాలి. **తైత్తిరీయ ఉపనిషత్తులోని సాంఖ్య దర్శనంలో** దీనికి సంబంధించి ప్రామాణిక వివరణ కనిపిస్తుంది. మనుషులకు కలిగే దుఃఖాలు మూడు... ***ఆధ్యాత్మికం, ఆధిభౌతికం, ఆధి దైవికం.***

మనిషిలో రజోగుణ ప్రకోపం ఎక్కువైనప్పుడు కలిగే ఈ మూడింటికీ కాస్త పరిణామ భేదం ఉంటుంది తప్ప అన్నీ ఒక కోవకు చెందినవే.

ఎవరికి వారుగా చిన్నపాటి ప్రయత్నంతో,సులభంగా దుఃఖాన్ని పోగొట్టుకోవచ్చని సాంఖ్యశాస్త్రం చెబుతోంది. తమను తాము తరచి చూసుకోవడం ద్వారా, ఆలోచనలను సంస్కరించుకోవడం సాధ్యమేనంటోంది.

**ఆధ్యాత్మిక దుఃఖం...శారీరకం, మానసికం అని రెండు రకాలు.** శారీరక అనారోగ్యం కారణంగా కలిగే దుఃఖం- వైద్యుణ్ణి సంప్రదించి సరైన మందు తీసుకుంటే ఉపశమిస్తుంది. అరిషడ్వర్గాలవల్ల కలిగే దుఃఖం మానసికం. ఏ మనిషైనా ఫలానాది నాకు కావాలనుకోవడంలో తప్పులేదు. కాని, స్థాయిని మర్చిపోయి అందని ద్రాక్షకోసం అర్రులు చాచకూడదు. తెల్లారేసరికల్లా అపర కుబేరుడిగా మారిపోవాలనుకోవడం అజ్ఞానం. కోటీశ్వరుడు కావాలనుకోవడం తప్పుకాదు. కాని, దానికోసం శ్రమించకుండా అప్పనంగా సంపద ఒళ్లో పడాలనుకోవడం అవివేకం. ఇలాంటి అనుచితమైన కోరికలవల్ల మనసుకు దుఃఖం కలుగుతుంది. వీలైనంత ప్రశాంతంగా ఉండాలి. మంచిగా ఆలోచించాలి. ఇతరుల అభివృద్ధిని చూసి సంతోషించాలి. అరిషడ్వర్గాలవల్ల కలిగే దుఃఖానికి ఇవే తగిన ఔషధాలు.

**రెండో రకమైన దుఃఖం ఆది భౌతికం.** ఇది మనుషులు, పాములు, తేళ్లు, సింహాలవంటి ప్రాణులవల్ల కలుగుతుంది. క్రూరమృగాలకు దూరంగా ఉండొచ్చు. కాని, క్రూరమైన మనుషులకు దూరంగా ఎలా ఉండగలం! **'నొప్పింపక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ'** అని శతకకారుడు చెప్పినట్టుగా చెడ్డవారికి దూరంగా ఉండాలి. మన గురించి చెడుగా ఆలోచించేవారు చాలామంది ఉండొచ్చు.అది వాళ్ల లోపం.వాళ్ల గురించి,వాళ్ల చర్యల గురించి పదే పదే ఆలోచించి, బాధపడటం ఎందుకు... అనే సత్యాన్ని తెలుసుకుంటే ఈ విధమైన దుఃఖం నుంచి విముక్తి కలుగుతుంది. వివేచన అంటే అదే. ఈ నిజాన్ని తెలుసుకోలేకపోతే అవతలివాళ్లు చేసే చేటుకంటే ఎవరికివారు చేసుకునే చేటే ఎక్కువ.

**మూడో రకమైన దుఃఖం ఆధి దైవికం.** ఇది యక్ష,రాక్షస,గ్రహావేశాలవల్ల కలిగే దుఃఖం.మన జీవితం మన చేతిలో ఉండాలి. మన ఉపాసన బలం మనకుండాలి. మంచి నడవడిక, నిర్మలమైన మనసు ఉంటే భగవంతుడి అండ ఎప్పటికీ ఉంటుంది. అవే నిర్మలమైన ఆనందానికి హేతువులు. **ఈ నిజాన్ని తెలుసుకోవటమే దుఃఖనివారణకు సిసలైన మార్గం.**

## స్తోత్రము అంటే. . .

**మ**నం భగవంతుడితో మాట్లాడేటటువంటి సాధనం. ఒక మార్గం, ఒక భాష. లోకంలో ఒక్కొక్కరి దగ్గర మాట్లాడేందుకు ఒక్కొక్క భాష ఉన్నట్లు సమస్త జగత్తుకి అధిపతి అయినటువంటి ఆ భగవంతుని దగ్గర కూడా మాట్లాడేందుకు ఒక భాష అనేది ఉంటుంది. అయితే భగవంతునితో ఏ భాషలో,ఏ శైలిలో,ఎలాంటి పదాలను మనం ఉపయోగించి మాట్లాడాలి? ఎలాంటి ప్రార్థన చేయాలి? భగవంతుని దగ్గరకు మనం వచ్చినప్పుడు ఏవేవో లౌకికమైన, సామాన్యమైన విషయాలను అడిగితే ప్రయోజనం ఉండదు. ఉదా: మనం మహారాజు వద్దకు వెళ్ళి మనకు కావలసిన చిన్నచిన్న కోరికలను కోరితే అవి అతను తీరుస్తాడు. కాని అలాంటి వాటిని అడగకూడదు. దేన్నయితే మహారాజు తప్ప ఇంకెవరూ ఇవ్వలేరో అటువంటి వస్తువును మాత్రమే అడగాలి. అప్పుడు మనమీదవారికి కలిగిన దయ సార్థకం అవుతుంది. అటువంటి వస్తువునే మహారాజు తప్పకుండా ఇస్తాడు.మహారాజు కూడా ఇది నేను మాత్రమే చేయగలను. అందుకనే అతడు నన్ను వచ్చి అడిగాడనుకొని సంతోషంతో,ఆ అడిగినవాడికి తప్పకుండా సహాయం చేస్తాడు. అలాగే గురువు వద్దకు వెళ్ళి జ్ఞానాన్ని, కావల్సిన మార్గదర్శనాన్ని గురువు మాత్రమే చేయగలిగిన దానినే అడగాలి.అదేవిధంగా భగవంతుడి వద్దకు వెళ్ళి మనం ఏమి అడగాలంటే దేనినైతే భగవంతుడి యొక్క అనుగ్రహంతో మాత్రమే పొందగలుగుతామో అటువంటి వస్తువును మాత్రమే అడగాలి. భగవంతుడిని ఏదైనా అడగాలంటే దానికి తగిన ఒక విధమైన భాష అనేది ఒకటుంది. ఆ భాషలోనే మనం భగవంతుడిని ఆరాధించి, ప్రార్థించి సాధించుకోవాలి. దానినే స్తోత్రము అని అంటారు.

కాబట్టి స్వయంగా ఆ పరమాత్మతో మాట్లాడాలి అంటే దానిని మనం నేర్చుకోవాలి. లోకంలో మనం ఎవరితో ఎలా మాట్లాడాలో అనుభవజ్ఞుల దగ్గర నేర్చుకొన్నట్లు, పరమాత్మతో కూడా స్వయంగా మాట్లాడటం పరమాత్మ సాక్షాత్కారాన్ని పొందినవారు గాని, పరమాత్మ అంశ సంభూతులయిన వారిని గాని చూసి వారినుంచే మనం నేర్చుకోవాలి. ఈ స్తోత్రములను రచించడం యొక్క ముఖ్యోద్దేశ్యం **"స్వయంగా భగవత్ సన్నిధిలో వాటిని పఠించడం ద్వారా భగవంతుని అనుగ్రహానికి మనందరినీ పాత్రులను చేయడం"** అందుకే అందరూ స్తోత్రాలు నేర్చుకుని భగవత్ సన్నిధిలో నిత్యం పారాయణ చేస్తూ ఉండాలి.

**గీతను చదివితే శ్రీకృష్ణునితో మాట్లాడినట్లే.**

# విధుర ధర్మాల్లో భార్య గతించిన పురుషుని కర్తవ్యం ఏమిటి?

**భ**ర్తమరణించిన స్త్రీకి **"విధవ ధర్మాలు"** అని కొన్ని ఆచారాలు చెప్పబడినట్లే, భార్య మరణించిన పురుషునికి కూడా కొన్ని ధర్మబద్ధమైన కర్తవ్యాలు ఉన్నాయా? అనే సందేహం సముచితమైనదే.

శాస్త్రదృష్టిలో చూస్తే, భార్య గతించిన పురుషునికి కూడా ఆశౌచం, అంత్యక్రియలు, పితృకర్మలు, కుటుంబ బాధ్యతలు, నియమ బద్ధ జీవనం వంటి కర్తవ్యాలు ఉన్నాయి. అయితే స్త్రీపై తరువాత కాలంలో సమాజం విధించినట్లుగా,పురుషునిపై జీవితాంతం అవ మానకరమైన లేదా నిర్బంధమైన ఆచారాలు శాస్త్రంలో విస్తృతంగా కనిపించవు. ఇదే విషయాన్ని సమతా దృష్టితో పరిశీలించాలి.

ధర్మశాస్త్రాలలో భార్యను కేవలం గృహస్థుని సహచరిగా మాత్రమే కాక,సహధర్మచారిణిగా చూశారు. గృహస్థాశ్రమంలో యజ్ఞాలు,దానాలు,పూజలు,వ్రతాలు మొదలైన అనేక కర్మలు భార్యతో కలిసి చేయవలసినవిగా భావించబడ్డాయి. అందుకే భార్యను **"గృహలక్ష్మి", "ధర్మపత్నీ", "సహధర్మచారిణి"** అని పిలుస్తారు.

మహాభారతంలో కూడా భార్యను పురుషుని అర్ధాంగి అని భావించిన దృష్టి కనిపిస్తుంది.అంటే భార్య మరణం పురుషునికి కేవలం వ్యక్తిగత నష్టం మాత్రమే కాదు; గృహస్థధర్మంలో ఒక ముఖ్యమైన భాగం కోల్పోవడం కూడా. భార్య మరణించినప్పుడు భర్తకు మొదటి ధర్మం- ఆమెకు యథావిధిగా అంత్యక్రియలు చేయించడం. గరుడ పురాణంలో మరణానంతర కర్మలు, దశదిన కర్మలు, పిండప్రదానం, శ్రాద్ధకర్మ,దానాలు మొదలైనవి విస్తారంగా చెప్పబడినవి. ఇవి మరణిం చిన వ్యక్తి ఆత్మగతికి, కుటుంబ ధర్మనిర్వహణకు సంబంధించినవి. కాబట్టి భార్య గతించిన పురుషుడు తన సామర్థ్యానికి తగిన విధంగా, కుటుంబ సంప్రదాయానుసారం, శాస్త్రజ్ఞుల మార్గదర్శనంతో ఆ కర్మలు చేయించాలి. ఇది అతని ప్రధాన ధర్మం.ఆపస్తంబ, గౌతమ, వశిష్ఠాది ధర్మసూత్రాలలో మరణాశౌచం గురించి నియమాలు చెప్పబడినవి. భార్య మరణించినప్పుడు భర్తకు కూడా ఆశౌచం ఉంటుంది. సాధార ణంగా కుటుంబసంబంధం,గోత్రం,సంప్రదాయం,ప్రాంతాచారం ప్రకా రం ఆశౌచదినాలు నిర్ణయించబడతాయి.ఆ కాలంలో శౌచం, నియ మం,ఆహారనియమం,దైవకర్మల విరామం,దశదిన కర్మలలో భాగస్వా మ్యం వంటి విషయాలు పాటించబడతాయి. ఇవి శోకాన్ని క్రమబద్ధం చేయడానికి,మరణించినవారికి చేయవలసిన కర్తవ్యాన్ని నిర్వర్తించ డానికి ఏర్పడిన ధర్మనియమాలు.

ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి. విధురు నికి చెప్పబడిన ధర్మాలు ఎక్కువగా ఆశౌచకాలం మరియు కర్మకాండ బాధ్యతలకు సంబంధించినవి. స్త్రీ విధవరాలైన వెంటనే ఆమె జీవిత మంతా నిర్బంధాలు,అవమానాలు, రంగుల నిషేధం, శుభకార్యాల నుండి దూరం పెట్టడం వంటి కఠిన సామాజిక ఆచారాలు ఏర్పడినట్లు, పురుషునిపై అటువంటి సమానమైన నిర్బంధాలు సాధారణంగా అమలులో లేవు. ఈ అసమానతను ధర్మం పేరుతో సమర్థించడం సరికాదు.శాస్త్రదృష్టిలో భార్య మరణించిన పురుషుడు కొంతకాలం బ్రహ్మచర్యం,శౌచం,నియమం,సాత్వికాహారం,దైవస్మరణ, పితృ కర్మలలో శ్రద్ధ పాటించాలి.ఇది దుఃఖాన్ని ధర్మబద్ధంగా అనుభ వించడానికి. కానీ భార్యను కోల్పోయిన పురుషుడు జీవితాంతం సమాజం ముందు అపశకునంగా నిలబడాలి, శుభకార్యాలకు రాకూడదు, ప్రత్యేకంగా అవమానింపబడాలి అని శాస్త్రసారం చెప్పదు. అదే విధంగా విధవరాలినీ అలా చూడటం ధర్మసారం కాదు.

ఉపనిషత్తుల దృష్టిలో ఆత్మకు స్త్రీ-పురుష భేదం లేదు. కఠోపనిషత్తు **"న జాయతే మ్రియతే వా కదాచిత్"** అని ఆత్మకు జననమరణాలు లేవని ఉపదేశిస్తుంది.మరణం అనేది దేహానికి సంబంధించినది;ఆత్మ నిత్యమైనది. ఈ ఆత్మతత్త్వం మనకు నేర్పేది - మరణించినవారికి శ్రద్ధతో కర్మ చేయాలి; జీవించి ఉన్నవారిని కరుణతో ఆదరించాలి. కాబట్టి భార్యను కోల్పోయిన పురుషుని కూడా సమాజం ధైర్యపరచాలి; అదే విధంగా భర్తను కోల్పోయిన స్త్రీని కూడా గౌరవంతో ఆదరించాలి.గృహస్థధర్మంలో భార్యాభర్త లు పరస్పరం ఆధారాలు. భార్య మరణించిన తరువాత భర్తకు పిల్లలు ఉంటే,వారి పోషణ,విద్య, సంస్కారం, రక్షణ అతని ప్రధాన ధర్మంగా మారుతుంది.తన దుఃఖంలో మునిగి కుటుంబ బాధ్యతలను విస్మరించడం సరికాదు. శాస్త్రం గృహస్థుని బాధ్యతాయు తమైన జీవనాన్ని ప్రాముఖ్యంగా చూస్తుంది. కాబట్టి విధురుని ధర్మం అంటే కేవలం కర్మకాండ మాత్రమే కాదు; కుటుంబాన్ని నిలబెట్టడం కూడా.పునర్వివాహం విషయానికి వస్తే, ధర్మశాస్త్రాల లో పురుషునికి పునర్వివాహంపై అనేక సందర్భాలలో అనుమతి కనిపిస్తుంది. ముఖ్యంగా గృహస్థాశ్రమ ధర్మాలు కొనసాగించడా నికి, పిల్లల సంరక్షణకు, కుటుంబవ్యవస్థ నిలవడానికి అవసర మైతే పునర్వివాహం అనుమతించబడింది.అయితే ఇది కామ వశంగా,బాధ్యతలేని విధంగా కాకుండా,ధర్మబద్ధంగా, కుటుంబ హితం దృష్టితో,సముచితమైన ఆలోచనతో జరగాలి. ఇదే నియమం స్త్రీపట్ల కూడా కరుణతో,ధర్మదృష్టితో చూడవలసిన అవసరా న్ని గుర్తు చేస్తుంది.

**విధురునికి కూడా ఒక నైతిక ధర్మం ఉంది -** గతించిన భార్యను గౌరవంతో స్మరించడం.ఆమె పట్ల కృతజ్ఞత, ఆమెకు చేయవలసిన వార్షిక శ్రాద్ధం,స్మరణ,దానం, ప్రార్థన ఇవి చేయాలి. అయితే స్మరణ అంటే జీవితాన్ని ఆపివేయడం కాదు; ఆమెతో గడిపిన ధర్మబంధాన్ని గౌరవిస్తూ, మిగిలిన జీవితాన్ని సదాచారం తో నడిపించడం.అందువల్ల **"విధుర ధర్మాలు"** అనే పేరు పెద్దగా ప్రచా రంలో లేకపోయినా, భార్య గతించిన పురుషునికి ధర్మబద్ధమైన కర్తవ్యాలు ఉన్నాయి. అవి ముఖ్యంగా-ఆశౌచం పాటించడం,అంత్యక్రియలు చేయించడం,దశదిన కర్మలు చేయడం,శ్రాద్ధ కర్మలు చేయడం, కుటుంబ బాధ్యతలు నిర్వర్తించడం, కొంతకాలం నియమబద్ధంగా ఉండడం,దైవస్మరణతో జీవించడం. ఇవే శాస్త్రస మ్మతమైన ప్రధాన ధర్మాలు.

**చివరగా చెప్పవలసినది -**విధవా ధర్మాలైనా,విధుర ధర్మాలైనా వాటి మూలఉద్దేశం జీవించిఉన్న వ్యక్తిని బాధపెట్టడం కాదు. మర ణించినవారికి కర్తవ్యాన్ని చేయడం,జీవించి ఉన్న వారికి ధైర్యం ఇవ్వడం,కుటుంబాన్ని ధర్మమార్గంలో నిలబెట్టడం.కాబట్టి శాస్త్రం పేరుతో ఎవ రికైనా అవమానం,నిర్బంధం,ఒంటరితనం కలిగించడం ధర్మం కాదు.కరుణతో కూడిన ఆచారం ధర్మం;బాధను రెట్టింపుచేసే ఆచారం ధర్మం కాదు.

గీతా జ్ఞానంతో విజృంభిస్తే శత్రువులపై విజయం సిద్ధిస్తుంది.



రచన: ఆషా జ్యోత్స్న
జువెలరీ డిజైనర్

# ధారావాహికం: ముత్యాల గురించి తెలుసుకుందాం!

## జువెలరీ తయారీలో ఉపయోగించే పగడాల పరిచయం



**సముద్ర గర్భంలోని శక్తి రత్నం – పగడాలు** (Corals)

**'అమ్మ చేతిలో కనిపించిన చిన్న ఎరుపు పగడాల మాల...**
**అమ్మమ్మ మంగళసూత్రంలో మెరిసిన ఆ ఎరుపు బీడ్స్...**
**చిన్నప్పుడు పిల్లలకు రక్షణగా వేసిన పగడాల బ్రేస్లెట్...**
**ఇవి కేవలం ఆభరణాలు కాదు, మన కుటుంబ భావోద్వేగాలు మరియు సంప్రదాయాలతో కలిసిపోయిన జ్ఞాపకాలు."**

మన భారతీయ సంస్కృతిలో ప్రతి ఆభరణానికి ఒక కథ ఉంటుంది. ప్రతి రత్నానికి ఒక విశ్వాసం ఉంటుంది. అలాంటి ప్రత్యేకమైన రత్నాలలో పగడాలు (Corals) ఒకటి.
సముద్ర గర్భంలో వేల సంవత్సరాల పాటు ప్రకృతి సృష్టించే ఈ అద్భుత రత్నం, అందంతో పాటు ఆధ్యాత్మికతను కూడా కలిగి ఉంటుంది.

**పగడాలు అంటే ఏమిటి?**

చాలామందికి పగడాలు ఒక రాయి అనిపిస్తుంది. కానీ నిజానికి ఇవి సముద్రంలో జీవించే చిన్న జీవులైన కోరల్ పాలిప్స్ వల్ల ఏర్పడే సహజ నిర్మాణాలు. అందుకే పగడాలను Organic Gemstoఅవం అని పిలుస్తారు.
ఈ జీవులు తమ శరీరాల నుంచి విడుదల చేసే ఖనిజ పదార్థం క్రమంగా గట్టిపడి పగడాలుగా మారుతుంది.

**ప్రపంచంలో మంచి పగడాలు ఎక్కడ లభిస్తాయి?**



ప్రపంచంలో కొన్ని సముద్ర ప్రాంతాలు మంచి నాణ్యమైన పగడాలకు ప్రసిద్ధి చెందాయి.
Torre del Greco – ప్రపంచంలో కోరల్ కట్టింగ్ మరియు కోరల్ జ్యూవెలరీకి ప్రసిద్ధి చెందిన నగరం.
Naples ప్రాంతంలో కూడా మెడిటరేనియన్ రెడ్ కోరల్స్‌కు మంచి మార్కెట్ ఉంది.
Kochi మరియు Rameswaraఎ ప్రాంతాల్లో సంప్రదాయంగా కోరల్ బీడ్స్ ట్రేడ్ కనిపించేది.
Jaipur – భారతదేశంలో జెమ్ కట్టింగ్, బీడ్స్, జ్యోతిష్య రత్నాల మార్కెట్‌కు ప్రసిద్ధి.
Mumbai – దిగుమతి చేసిన పగడాల జ్యువెలరీ ట్రేడ్‌కు ప్రధాన కేంద్రం.

**జ్యువెలరీలో పగడాల డిమాండ్ ఎందుకు ఎక్కువ?**

ఈ రోజుల్లో కూడా పగడాలకు మంచి డిమాండ్ ఉంది. ముఖ్యంగా సంప్రదాయ మరియు ఆధ్యాత్మిక జ్యువెలరీలో వీటి వినియోగం ఎక్కువగా కనిపిస్తుంది.

**ఎక్కువగా ఉపయోగించే జ్యువెలరీలు:**

మంగళసూత్రాలు,టెంపుల్ జ్యువెలరీ, పిల్లల బ్రేస్లెట్స్,బీడ్స్ హారాలు,జ్యోతిష్య రింగ్స్,దేవాలయ ఆభరణాలు
ఎరుపు పగడాలు గోల్డ్‌తో కలిసినప్పుడు చాలా రిచ్ మరియు రాయల్ లుక్ ఇస్తాయి. అందుకే దక్షిణ భారత వివాహ ఆభరణాలలో ఇంకా మంచి డిమాండ్ ఉంది.
ప్రస్తుతం ఫ్యాషన్ జ్యువెలరీలో కూడా చిన్న కోరల్ బీడ్స్‌తో లైట్ వెయిట్ డిజైన్లు తయారు చేస్తున్నారు.

**పగడాల నాణ్యత ఎలా కొలుస్తారు?**

Gemology లో పగడాల విలువను కొన్ని ముఖ్యమైన అంశాల ఆధారంగా పరిశీలిస్తారు.

*మిగతా ప్రక్క పేజీలో...*

23 వ పేజీ తరువాయి. .

1. రంగు (Color)
ఎరుపు రంగు ఎక్కువ విలువైనదిగా భావిస్తారు. గాఢమైన సహజ ఎరుపు పగడాలకు ఎక్కువ డిమాండ్ ఉంటుంది.
2. మెరుపు (Lustre)
అసలైన పగడాలకు మృదువైన సహజ మెరుపు ఉంటుంది.
3. ఆకారం (Shape)
రౌండ్ బీడ్స్, సమాన పరిమాణం ఉన్న పగడాలు ఎక్కువ విలువ కలిగి ఉంటాయి.



4. ఉపరితలం
పగుళ్లు, రంధ్రాలు తక్కువగా ఉంటే మంచి నాణ్యతగా భావిస్తారు.
5. పరిమాణం (Size)
**పగడాలను సాధారణంగా:**
మిల్లీమీటర్స్ (mm),గ్రామ్స్,బీడ్స్ సైజ్ ఆధారంగా కొలుస్తారు.
జ్యోతిష్య ఉపయోగాల కోసం కొందరు క్యారెట్స్ లో కూడా కొలుస్తారు.
మన సంప్రదాయాలలో పగడాల స్థానం
మన పెద్దలు ఆభరణాలను కేవలం అలంకరణగా మాత్రమే చూడలేదు. వాటిలో ఆరోగ్యం, శుభం, రక్షణ వంటి భావాలను కూడా కలిపారు.
అందుకే పగడాలను: పిల్లలకు రక్షణ కోసం,మంగళసూత్రాలలో,పూజల సమయంలో,శుభకార్యాలలో ఎక్కువగా ఉపయోగించేవారు.
**జ్యోతిష్య పరంగా పగడాల ప్రాముఖ్యత**
Astrology ప్రకారం పగడాలు కుజ గ్రహం (Mars) కు సంబంధించిన రత్నంగా భావించబడుతుంది.
Mars ధైర్యం, శక్తి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా భావిస్తారు.
Subrahmanya Swamy మరియు Hanuman తో కూడా పగడాలకు ఆధ్యాత్మిక అనుబంధం ఉందని చాలామంది విశ్వసిస్తారు.
**ముగింపు**
పగడాలు కేవలం సముద్ర రత్నాలు మాత్రమే కాదు...
మన సంస్కృతిని, విశ్వాసాన్ని, కుటుంబ జ్ఞాపకాలను మోసుకెళ్లే భావోద్వేగాలు.
అమ్మమ్మల కాలం నుంచి ఈ రోజువరకు మంగళసూత్రాలలో మెరిసే ఆ చిన్న ఎరుపు పగడాలు... మన సంప్రదాయం ఇంకా జీవించి ఉందని చెప్పే అందమైన గుర్తులు.
జ్యువెలరీ డిజైనర్ అభిప్రాయం
**"పగడాలు ప్రకృతి ఇచ్చిన సముద్ర రత్నాలు మాత్రమే కాదు...**
**వాటి వెనుక మన కుటుంబ అనుబంధం, ఆధ్యాత్మిక విశ్వాసం, భారతీయ సంప్రదాయం దాగి ఉంది."**--- AshaJyothsna

## నిత్యకర్మ అంటే ఏమిటి?

నిత్య కర్మ అంటే శాస్త్రాలు నిర్దేశించిన ప్రకారం క్రమం తప్పకుండా నిర్ణీత సమయాలలో చేయవలసిన కర్మ. సంధ్యావందనం ఈ కోవలోకి వస్తుంది.నిత్య కర్మను సక్రమంగా, క్రమం తప్పకుండా చేయడం ద్వారా, ఒకరు తమ పాపాల ప్రభావాన్ని తొలగించుకొని ఈశ్వరుని అనుగ్రహాన్ని పొందుతారు. నిత్యకర్మ ఆచరణ చిత్తశుద్ధికి దారితీస్తుంది.

.. జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామి, శృంగేరి.

**ఆత్మబలం,దైవబలం,బుద్ధిబలం విజయానికి మార్గాలు.**

# మరణం ఇంత గొప్పదా?



**మృత్యువుకు** ప్రతి ఒక్కరూ భయపడతారు. కానీ జనన మరణాలు సృష్టి నియమాలు.....విశ్వం యొక్క సమ తుల్యతకు ఇవి చాలా అవసరం. మరణమే లేకుంటే ఎన్నెన్ని అనర్థాలో..! అదేంటో తెలుసుకోవాలని ఉందా..? అయితే ఈ కథను తప్పకుండా చదవండి..

ఒకసారి ఒక రాజు తన రాజ్యం వెలుపల ఒక చెట్టు క్రింద కూర్చున్న సన్యాసి వద్దకు వెళ్ళాడు. అతనిని కలిసి **"ఓ స్వామీ! నేను అమరత్వం పొందగలిగే మూలికా ఔషధం ఏదైనా ఉంటే దయచేసి నాకు తెలియజేయండి"** అని అడిగాడు. అప్పుడా సన్యాసి **"ఓ రాజా ! దయచేసి మీరు ఎదురుగా ఉన్న రెండు పర్వతాలను దాటండి. అక్కడ మీకు ఒక సరస్సు కనిపిస్తుంది. దాని నీరు త్రాగండి. మీరు అమరత్వం పొందుతారు."** అని చెప్పాడు.

రెండు పర్వతాలు దాటిన తర్వాత రాజుకు ఒక సరస్సు కనిపించింది. అతను నీరు తాగడానికి వెళ్ళబోతున్నప్పుడు అతనికి బాధాకరమైన మూలుగులు వినిపించాయి. అతను నీరు తాగకుండా ఆ గొంతును అనుసరించాడు. చాలా బలహీనమైన వ్యక్తి ఒకడు పడుకుని నొప్పితో బాధ పడుతున్నాడు. రాజు కారణం అడగగా...

**"నేను సరస్సులోని నీటిని తాగి అమరుడనయ్యాను. నాకు నూరేళ్లు నిండిన తర్వాత నా కొడుకు నన్ను ఇంటి నుంచి గెంటి వేశాడు.గత యాభై ఏళ్లుగా నన్ను చూసుకునే వారు లేకుండా పడి వున్నాను. నా కొడుకు చనిపోయాడు. నా మనుమలు ఇప్పుడు వృద్ధులయ్యారు. నేను కూడా తినడం మరియు నీరు త్రాగటం మానేశాను. అయినా నేను ఇంకా బ్రతికే ఉన్నాను."**

రాజు ఆలోచించాడు...**"అమరత్వం మరియు వృద్ధాప్యం యొక్క ప్రయోజనం ఏమిటి?"** నేను అమరత్వంతో పాటు యవ్వనం పొందితే? పరిష్కారం కోసం మళ్లీ సన్యాసి దగ్గరకెళ్ళి అడిగాడు. **"నాకు అమరత్వంతో పాటు యవ్వనం కూడా లభించే మార్గం తెలపండి"** అని...

సన్యాసి ఇలా అన్నాడు... **"సరస్సు దాటిన తర్వాత మీకు మరొక పర్వతం కనిపిస్తుంది. దాన్ని కూడా దాటండి. అక్కడ మీకు పసుపు రంగు పండ్లతో నిండిన చెట్టు కనిపిస్తుంది, వాటిలో ఒకటి తీసుకుని తినండి. మీరు అమరత్వంతో పాటు యవ్వనం కూడా పొందుతారు."**

రాజు బయలుదేరి మరో పర్వతాన్ని దాటాడు.అక్కడ అతనికి పసుపు రంగు పండ్లతో నిండిన చెట్టు కనిపించింది. పండ్లను తెంపి తినబోతుంటే...కొందరు గట్టిగా అరుస్తూ పోట్లాడుకోవడం వినిపించింది. ఇంత మారుమూల ప్రదేశంలో ఎవరు పోట్లాడుకుంటారని ఆలోచించాడు.

నలుగురు యువకులు గొంతెత్తి వాదించుకోవడం చూశాడు.అలా వాదించుకుంటూ ఈ మారు మూలలో పోట్లాడుకోవడానికి కారణం ఏమిటని రాజు వాళ్ళని అడిగాడు. వారిలో ఒకరు **"నాకు 250 ఏళ్లు,నా కుడి వైపున ఉన్న వ్యక్తికి 300 సంవత్సరాలు.అతను నాకు ఆస్తి ఇవ్వడం లేదు. రాజు సమాధానం కోసం అవతలి వ్యక్తి వైపు చూసినప్పుడు అతను చెప్పాడు. .."**నా కుడివైపున మా నాన్న వున్నాడు. అతనికి 350 సంవత్సరాల వయస్సు. అతను తన ఆస్తిని నాకు ఇవ్వనప్పుడు, నేను నా కొడుకుకు ఎలా ఇస్తాను? ఆ వ్యక్తి అదే ఫిర్యాదును కలిగి వున్న 400 సంవత్సరాల వయస్సు గల అతని తండ్రిని సూచించాడు. ఆస్తి కోసం అంతులేని మా పోరాటాలను చూసి తట్టుకోలేక మా గ్రామ ప్రజలు మమ్మల్ని గ్రామం నుండి వెళ్లగొట్టారని వారందరూ రాజుతో చెప్పారు.

రాజు దిగ్భ్రాంతికి గురై సన్యాసి వద్దకు తిరిగి వచ్చి...

**"మరణం యొక్క ప్రాముఖ్యతను నాకు తెలియచేసినందుకు ధన్యవాదాలు"** అన్నాడు.

అపుడు ఆ సన్యాసి ఇలా అన్నారు...

మరణం ఉంది కాబట్టే ప్రపంచంలో ప్రేమ ఉంది

**"మరణాన్ని నివారించే బదులు, మీరు ప్రతిరోజూ, ప్రతి క్షణం సంతోషంగా జీవించండి. మిమ్మల్ని మీరు మార్చుకోండి.** అపుడు ప్రపంచం మారుతుంది.

**1.మీరు స్నానం చేసేటప్పుడు భగవంతుని నామాన్ని జపిస్తే అది తీర్థ స్నానం (పవిత్ర స్నానం) లాగా ఉంటుంది.**

**2.ఆహారం తినేటప్పుడు జపం చేస్తే ప్రసాదం అవుతుంది.**

**3.నడిచేటప్పుడు జపిస్తే అది తీర్థయాత్ర లాగా ఉంటుంది.**

**4.ఆహారం వండేటప్పుడు జపం చేస్తే మహా ప్రసాదం అవుతుంది.**

**5.నిద్రించే ముందు జపం చేస్తే ధ్యాన నిద్ర లాగా ఉంటుంది.**

**6.పనిచేసేటప్పుడు జపిస్తే అది భక్తి అవుతుంది.**

**7.ఇంట్లో జపిస్తే ఇల్లే దేవాలయం అవుతుంది.**

***శివాయ గురువే నమః***

# గోమాత - మహాలక్ష్మి



**గో**మాత శ్రీమహాలక్ష్మి స్వరూపం
జగన్మాత అయిన **"శ్రీ మహాలక్ష్మి"** ఈ లోకంలో 4 రూపాలతో ఉంటుంది. వారు..
**1.**జనక మాత! మనకు జన్మ ఇచ్చిన అమ్మ (కన్న తల్లి. గోమాత! గోవు (ఆవు3. భూమాత! భూదేవి (భూమి)4. శ్రీమాత! దేవాలయాలలోని అమ్మవారు.
మనకు కష్టాలు, బాధలు వచ్చినపుడు వాటిని తొలగించడానికి మహాలక్ష్మి ఈ 4 రూపాలలో మనతో పాటు మన మధ్యనే ఉండి మనలను కాపాడుతుంది.
గోమాత జగన్మాత ఆదిదేవత అయిన **"శ్రీ మహాలక్ష్మి"** యొక్క 1000 నామాలలో (శ్రీ లక్ష్మీ సహస్ర నామ స్తోత్రంలో) **"గోమాతా"** అనే పేరు ఒకటి. అంటే **"గోమాత"** సాక్షాత్తూ శ్రీ మహాలక్ష్మియొక్క స్వరూపం.
**గోవులో 33 కోట్ల మంది దేవతలు ఉంటారు.**
**1.గోవుకు ప్రదక్షిణం చేస్తే సాక్షాత్తూ మహాలక్ష్మికి మరియు 33 కోట్ల మంది దేవతలకు ప్రదక్షిణం చేసినట్లే.**
**2.గోవుకు పచ్చగడ్డి తినిపిస్తే సాక్షాత్తూ మహాలక్ష్మికి నైవేద్యం పెట్టినట్లే.**
**3.గోవుకు పూజ చేస్తే సాక్షాత్తూ మహాలక్ష్మికి పూజ చేసినట్లే.**
**4. గర్భగుడిలో దేవుని విగ్రహాన్ని తాకి,** మన చేతులతో అలంకరణ చేయడానికి అనుమతించరు.
కానీ మనం గోవుకు అలంకరణ చేస్తే సాక్షాత్తూ పరదేవతకు అలంకరణ చేసినట్లే.
**5.** గోవులు,దూడలు నేల మీద నడిచి వెళుతుంటే, వాటి వెనుకన మనం నడిచినపుడు వాటి కాళ్ళ నుండి లేచిన మట్టి, దుమ్ము మన మీద పడుతుంది.
అప్పుడు మనం ఒక పవిత్ర గంగాస్నానం చేసినట్లు. ఇటువంటి పవిత్రత ఒక్క ఆవులకు మాత్రమే ఈ భూమిపై ఉంది.
**6.** గోవులకు సేవ చేయడం వలన ఎన్నో జన్మలలోని పాపాలు నశిస్తాయి,.మంచి సంతానం కలుగుతుంది. సులభంగా దైవ అనుగ్రహం లభిస్తుంది. అష్టైశ్వర్యాలు కలుగుతాయి. ఎల్లపుడూ శుభమే జరుగుతుంది. అటువంటి గోవును హింసించడం, గోవును చంపడం చేస్తే సాక్షాత్తూ మహాలక్ష్మిని అవమానించినట్లే. ఇలా చేయడం మహా పాపం.
5 మహాపాతకాలలో **"గోహత్యా మహాపాతకం"** ఒకటి. ఎన్ని జన్మలు ఎత్తినా ఈ పాపఫలాన్ని అనుభవిస్తూనే ఉండాలి.
గోవులకు హాని చేస్తే మొదట ఆగ్రహించువాడు **"గోవిందుడు."** (గోవులను రక్షించువాడు –శ్రీ మహా విష్ణువు). గోవులకు హాని చేసి, తర్వాత దేవతలను
ఎంత ప్రార్థించినా దేవతా అనుగ్రహం లభించదు.
**"గో"** అనగా..గోవులు, పశువులు, ధర్మం, భూమి,
జలం, ఆకాశం, వేదం, వాక్కు అని అర్థం.
వీటినన్నింటినీ రక్షించువాడు
**"గోవిందుడు! శ్రీమహాలక్ష్మి ,ఓంనమోనారాయణా ,ఓంనమఃశివాయ"**


## యజ్ఞోపవీతం పత్రిక బ్రాహ్మణులపాలిట కల్పవృక్షం!!



**మీ అబ్బాయి/ అమ్మాయి వివాహ బంధం కోసం యజ్ఞోపవీతం పత్రిక లో ప్రకటన ఇచ్చి, ఓ ఇంటివారిని చేయండి!**




గీతా ప్రభోధం నిన్ను మహోన్నత శిఖరాలకు చేర్చుతుంది.

# భార్య ఇంటికి ఆభరణం!



భరించేది భార్య,
బ్రతుకు నిచ్చేది భార్య,
చెలిమి నిచ్చేది భార్య
చేరదీసేది భార్య
ఆకాశాన సూర్యుడు లేకపోయినా...
ఇంట్లో  భార్య లేకపోయినా...
అక్కడ జగతికి వెలుగుండదు,
ఇక్కడ ఇంటికి వెలుగుండదు.
భర్త  వంశానికి సృష్టికర్త
మొగుడి అంశానికి మూలకర్త,
కొంగు తీసి ముందుకేగినా...
చెంగుతీసి మూతి తుడిచినా...ముడిచినా..
తనకు లేరు ఎవరు సాటి
ఇలలో తను లేని ఇల్లు...  కలలో....
ఊహకందని భావన...
బిడ్డల నాదరించి...
పెద్దల సేవలో తరించి
భర్తని మురిపించి..
మైమరపించి...
బ్రతుకు మీద ఆశలు పెంచి...
చెడు ఆలోచనలు త్రుంచి...
భ్రమరంలా ఎగురుతూ...
భర్తను భ్రమల నుండి క్రిందకు దించుతూ...
కళ్ళు కాయలు కాచేలా...
భర్త  జీవితాన పువ్వులు పూచేలా చేసిన
జీతంలేని పని మనిషి.
జీవితాన్ని అందించే మన మనిషి.
... ఏమిచ్చి తీర్చుకోగలం భార్య రుణం ?
ఆమెకు భారం కాకుండా ఉండడం తప్ప.!.
ఒకరికి ఒకరు తోడు నీడ చిరకాలం.
బిడ్డల బాధ్యతలు తీరాక వృద్ధాప్యంలో నూతన వసంతం తోడు నీడ బంధం.
అదే  భార్యకు మనమిచ్చే విలువైన ఆభరణం..
అందుకే ఇంక వేరే బంగారాలు,సింగారాలు, ఆభరణాలు ఏమీ కొనద్దు.
అందుకే కాబోలు.... ప్రధాని మోడీ గారు చెప్పారు కూడా.!!

ఆధ్యాత్మిక శక్తిని భౌతిక శక్తులు అడ్డుకోజాలవు.

# వందకోట్ల హిందువులతో నిరసన ర్యాలీని జయప్రదం చేద్దాం!

ఆగస్టు 8న ఉదయం 11 గంటలకు, భారతదేశం అంతటా 100 కోట్ల హిందువులు నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు.




**1951లో అమలులోకి వచ్చిన వివక్షాత్మకమైన హిందూ రిలిజియస్ అండ్ చారిటబుల్ ఎండోమెంట్స్ చట్టాన్ని రద్దు చేయాలి. దేవాలయాలు మసీదులు,చర్చిల మాదిరిగానే స్వేచ్ఛగా పని చేయాలి. దేవాలయాల నుండి దుర్వినియోగం చేయబడిన లేదా తీసుకున్న నిధులను ప్రభుత్వాలు తిరిగి ఇవ్వాలి.** ఆగస్టు 8న ఉదయం 11 గంటలకు, **"సేవ్ ఇండియా మూవ్మెంట్"** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా పంచాయత్ నిర్వహిస్తోంది:

**"హిందూ రిలిజియస్ అండ్ చారిటబుల్ ఎండోమెంట్స్ చట్టం, 1951"**ను రద్దు చేయాలి!

స్వాతంత్ర్యం తర్వాత దేవాలయాల నుండి తీసుకున్న నిధులు, భూములు తిరిగి ఇవ్వాలి!

మఠాలు మరియు దేవాలయాలు ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి పొందాలి!

జాతీయ హిందూ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి! ఈ సందేశాన్ని 100 మందికి పంపి మీ బాధ్యతను నెరవేర్చండి.

# కొత్త బ్రాహ్మణ ఛానల్ 'చాణక్య"కు విలేకరులు కావలెను.

బ్రాహ్మణ బంధువులారా అసంఖ్యాకంగా విస్తరించిన మీడియా ప్రవాహంలో బ్రాహ్మణ వార్తలు ప్రకటనలు వ్యాపారం పెంపొందించడానికి ప్రసారం కావడానికి కష్టమే అందుకే పూర్తిగా బ్రాహ్మణ బంధువుల వార్తలు ప్రసారం చేయడానికి మీడియాలో దశాబ్దాలుగా పనిచేస్తున్న తాను చాణక్య ఛానల్ ప్రారంభించానని,. దీనికి వరంగల్, కరీంనగర్ ప్రాంతాలలో బ్రాహ్మణులైన యువతి యువకులు ఎవరైనా విలేకరులుగా చేరవచ్చునని కోరుతున్నారు. ఆసక్తి ఉన్నవారు తనఫోన్ నెంబర్కు సంప్రదించవలసిందిగా కోరుతున్నారు. పి వేణుమాధవరావు. 93933 50567

## మనుష్యశరీరం దుర్లభమైనదని మనం గ్రహించాలి!-శ్రీమద్భాగవతము

*మాం భజన్తు విచక్షణాః*
*తస్మాత్ దేహమిమం లబ్ధ్వా నిషా విజ్ఞాన సంభవమ్।*
*గుణసంగం వినిర్ధూయ మాం భజన్తు విచక్షణాః॥*
*నిస్సంగో మాం భజేద్ విద్వాన ప్రమత్తో జితేన్ద్రియః।*
*రజస్తమశ్చాభిజయేత్ సత్త్వ సంసేవయా మునిః॥*

మనుష్య శరీరం దుర్లభమైనది. ఈ శరీరం ద్వారానే తత్త్వజ్ఞానం, నిష్ఠారూప విజ్ఞానమూ లభించే అవకాశముంది. అందువలన ఈ విషయాన్ని గ్రహించిన బుద్ధిమంతులు విషయాలపై ఆసక్తిని వదులుకుని నన్నుసేవించాలి.ఆలోచనాపరులైన వారు సావధాన చిత్తులై సత్త్వగుణాన్ని సేవిస్తూ రజోగుణాన్ని తమోగుణాన్ని జయించాలి. ఇంద్రియాలను వశంలో పెట్టుకుని

(శ్రీమద్భాగవతం)

ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయ శాఖకు నూతన కమీషనర్‌గా చంద్రశేఖర్ అజాద్‌ను నియమిస్తూ, మే 26వతేదీన ఉత్తర్వులు జారీ చేశారు.

# యజ్ఞోపవీతం వివాహబంధం
# మీ అబ్బాయిని/అమ్మాయిని ఓ ఇంటివారిని చేస్తుంది!

# మంత్రోచ్చారణ మరియు క్రియ సమన్వయం ఎందుకు అవసరం?



ఒక యజ్ఞము,హోమము లేదా పూజా కార్యక్రమము జరుగుతున్నప్పుడు అందులో పాల్గొనే ఋత్విక్కులు, అర్చకులు లేదా పూజారుల మధ్య సమన్వయం చాలా ముఖ్యమైనది. ఒకరు మంత్రాలను చదువుతూ ఉండగా, మరొకరు ఆమంత్రాలకు అనుగుణంగా క్రియలను చేయాలి. **ఈ రెండూ సరిగా కలిసినప్పుడే ఆ కార్యక్రమము శాస్త్ర సమ్మతంగా మరియు శ్రద్ధగా జరుగుతుంది.** అందువల్ల మాటలోను, క్రియలోను ఒకరికొకరు అవగాహన ఉండాలి.

సంప్రదాయంగా చూస్తే మంత్రం మరియు క్రియ పరస్పర సంబంధం కలిగినవి. మంత్రం ఒక విధమైన ఆదేశం లాంటిది; క్రియ ఆ ఆదేశాన్ని ఆచరణలో పెట్టే విధానం. అందువల్ల మంత్రం చెప్పబడుతున్న సమయంలోనే దానికి సంబంధించిన క్రియ జరగడం అవసరం. ఈ విధంగా మంత్రం మరియు క్రియ ఒకే ప్రవాహంలో సాగాలి.

ఒక కార్యక్రమంలో ఇద్దరు పూజారులు ఉంటే ముందుగా ఎవరు మంత్రం చెప్పాలి, ఎవరు క్రియ చేయాలి అనే విషయం స్పష్టంగా నిర్ణయించుకోవడం మంచిది. కార్యక్రమం ప్రారంభమయ్యే ముందు చిన్న చర్చ జరిగితే తరువాత ఎలాంటి అయోమయం ఉండదు. దీనివల్ల కార్యక్రమం సజావుగా సాగుతుంది.

కొన్ని సందర్భాలలో ఒకరు మంత్రాన్ని ప్రారంభించి మధ్యలో ఆపడం జరుగుతుంది. ఇది సాధారణంగా క్రియ పూర్తవడానికి కొంత సమయం అవసరమైనప్పుడు జరుగుతుంది. అయితే అలా ఆపినా కూడా తరువాత అదే మంత్రాన్ని సరైన చోటు నుంచి కొనసాగించాలి. మంత్రాన్ని పూర్తిగా విడిచిపెట్టి మరొక మంత్రానికి వెళ్లడం శ్రద్ధతో చూడాల్సిన విషయం.

కొన్నిసార్లు తొందరలో లేదా సమన్వయం లేకపోవడం వల్ల ఒక మంత్రం మధ్యలోనే ఆగిపోయి తరువాత మరో మంత్రం ప్రారంభమవుతుంది. ఇది కార్యక్రమం యొక్క గంభీరతను కొంత తగ్గిస్తుంది. మంత్రం పూర్తిగా పలకబడటం ద్వారా దాని భావం సంపూర్ణంగా వ్యక్తమవుతుంది. అందువల్ల మంత్రం ప్రారంభించినపుడు సాధ్యమైనంత వరకు పూర్తి చేయడం మంచిది.

ఇద్దరు పూజారులు పనిచేసే సందర్భంలో ఒకరికి ఒకరు సంకేతాల ద్వారా సహకరించడం కూడా ఉపయోగకరం. ఉదాహరణకు క్రియ పూర్తయ్యే వరకు మంత్రం నెమ్మదిగా చదవడం లేదా అవసరమైతే కొద్దిసేపు ఆగడం వంటి విధానాలు అనుసరించవచ్చు. ఇలా చేస్తే కార్యక్రమం అంతరాయం లేకుండా కొనసాగుతుంది.

ఇక్కడ ప్రధానంగా అవసరమైనది సహనం మరియు పరస్పర గౌరవం. ఒకరు మరొకరిని తొందరపెట్టకుండా, కార్యక్రమం శ్రద్ధగా జరిగేలా చూసుకోవాలి. ఇద్దరూ ఒకే లక్ష్యంతో పనిచేస్తున్నారని గుర్తుంచుకుంటే సమన్వయం సహజంగా ఏర్పడుతుంది. పూజా కార్యక్రమాలలో **శబ్దశుద్ధి, క్రియాశుద్ధి, మనోభావం అనే మూడు అంశాలు ముఖ్యమైనవి. మంత్రం సరిగా పలకబడాలి, క్రియ సరైన విధంగా జరగాలి, అంతరంగంలో భక్తి ఉండాలి. ఈ మూడు కలిసినప్పుడే ఆ కార్యక్రమం మరింత అర్థవంతంగా ఉంటుంది.** అందువల్ల ఒక కార్యక్రమంలో ఇద్దరు ఋత్విక్కులు లేదా పూజారులు పాల్గొన్నప్పుడు ముందస్తు అవగాహన, పరస్పర సహకారం, శ్రద్ధ ఇవన్నీ అవసరం. మంత్రం మరియు క్రియ పరస్పరంగా అనుసంధానమై సాగితే కార్యక్రమం మరింత సుగమంగా మరియు శాస్త్రబద్ధంగా జరుగుతుంది.మొత్తానికి **మంత్రం మరియు క్రియ మధ్య సరైన సమన్వయం ఉండటం పూజా కార్యక్రమానికి ప్రాణం లాంటిది.** ఇద్దరు కలిసి సమన్వయంతో పనిచేస్తే కార్యక్రమం సక్రమంగా పూర్తవుతుంది; పాల్గొనే వారికి కూడా అది శ్రద్ధతో జరిగిన అనుభూతిని కలిగిస్తుంది.

–బచ్చుశ్రీ పద్మ కుమార శర్మ

## జీవితం...

**వయసు 40** – అహంకారం తగ్గే వేళ:చదువు, తెలివితేటల కంటే అనుభవమే గొప్పదని అర్థమవుతుంది. లోకజ్ఞానం ముందు డిగ్రీలు తలవంచుతాయి.

**వయసు 50** – రూపం మారే వేళ: ప్రకృతి ముందు అందం తాత్కాలికం. లోపలి వ్యక్తిత్వమే అసలైన నిరంతర సౌందర్యం అని బోధపడుతుంది.

**వయసు 60** – హోదా వీడే వేళ:కుర్చీ ఉన్నంతవరకే గౌరవం, కుర్చీ దిగాక అందరూ సామాన్యులే. 'నేను' అనే అహంకారం ఇక్కడే సమాధి అవుతుంది.

**వయసు 70** – అవసరం తగ్గే వేళ:సామ్రాజ్యాలు ఉన్నా, పడుకోవడానికి ఆరు అడుగుల స్థలం, పలకరించే నాలుగు మంచి మనసులు ఉంటే చాలనిపిస్తుంది.

**వయసు 80 నుండి 100** – శూన్యం: ఇక్కడ సంపద, బంధాలు, చివరకు స్పృహ కూడా మనల్ని వీడుతాయి. మనం మోస్తున్న టెన్షన్లు, పగలు, అసూయలు అన్నీ ఒక నీటి బుడగ లాంటివి. రేపు ఎలా ఉంటుందో తెలియని ఈ జీవితంలో, ఉన్న కొద్దిపాటి సమయాన్ని నవ్వుతూ, నవ్విస్తూ గడపడమే మనం సంపాదించుకోగలిగే అతిపెద్ద ఆస్తి.

**నీ సోమరితనం నీ అజ్ఞానం బుద్ధిని జ్ఞానాన్ని కప్పివేస్తుంది.**

# జపమాల చరిత్ర-108 సంఖ్య వెనుక అసలు అర్థం.



**జ**పమాల అనేది ఒకేమతానికి చెందినది కాదు. బౌద్ధం,హిందూ సంప్రదాయం,జైన సంప్రదాయం,క్రైస్తవం, ఇస్లాం వంటి అనేక మతాల్లో పూసల సరాలను జపం మరియు ధ్యానం కోసం ఉపయోగించారు. అయితే చరిత్రాత్మకంగా స్పష్టమైన పురావస్తు ఆధారాలు ముందుగా బౌద్ధ సంప్రదాయంలో కనిపిస్తాయి. ముఖ్యంగా మహాయాన బౌద్ధంలో మంత్రజపాన్ని లెక్కించడానికి జపమాల వినియోగం వ్యవస్థీకృతంగా అభివృద్ధి చెందింది. అజంతా,నాసిక్, ఎల్లోరా వంటి గుహల శిల్పాలలో బోధిసత్వుల చేతిలో మాలలు కనిపించడం దీనికి ఉదాహరణ. ముఖ్యంగా అవలోకితేశ్వరుడు ఆరాధనలో మాల వినియోగం ప్రాచుర్యంలో ఉంది.

**జపమాలలో 108 పూసలు ఎందుకు ఉంటాయి అనే ప్రశ్నకు** బౌద్ధతత్త్వంలో ఒకలోతైన వివరణ ఉంది. బుద్ధుడు మనిషి అనుభవాన్ని ఆరు ఇంద్రియాలుగా వివరించాడు. **చూపు,వినికిడి, వాసన, రుచి, స్పర్శ మరియు మనస్సు.** ఈ ఆరు ఇంద్రియాలు మూడు తృష్ణలతో అనుసంధానమవుతాయి. అవి కామ తృష్ణ,భవ తృష్ణ,విభవ తృష్ణ. ఈ విధంగా ఆరు ఇంద్రియాలు మూడు తృష్ణలతో కలిపి పద్దెనిమిది అవుతాయి. ఈ పద్దెనిమిది స్థితులు లౌకిక మరియు ఆధ్యాత్మిక స్వభావం వల్ల ముప్పై ఆరు అవుతాయి. భూత,వర్తమాన,భవిష్యత్తు అనే మూడు కాలాల ప్రభావం వల్ల మొత్తం సంఖ్య 108 అవుతుంది. ఈ 108 మనోమలిన్యాలను అధిగమించడం ధ్యాన సాధన యొక్క లక్ష్యంగా భావించబడింది. అందుకే జపమాలలో 108 పూసలు ఉండటం ఒక ప్రతీకాత్మక సాధనంగా మారింది.

అయితే 108సంఖ్యకు బౌద్ధంలోనే ఒకే కారణం లేదు. ఇది అనేక సంప్రదాయాల్లో ప్రాముఖ్యత పొందిన సంఖ్య. భారతీయ జ్యోతిషశాస్త్రంలో 12 రాశులు మరియు 9 గ్రహాలు కలిపి 108 అవుతాయి. యోగ సంప్రదాయంలో శరీరంలోని ప్రధాన నాడులు 108గా చెప్పబడతాయి. ఖగోళ అంచనాల్లో భూమి మరియు సూర్యుడు, చంద్రుడు మధ్య దూరాలకు సంబంధించిన లెక్కల్లో కూడా 108 సంఖ్యకు సమీప సంబంధం కనిపిస్తుంది. జపాన్ బౌద్ధ సంప్రదాయంలో 108 పాపాలను సూచిస్తూ ఆలయ గంటలను 108సార్లు మోగించే ఆచారం ఉంది. ఈ విధంగా 108 ఒక సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక ప్రతీక సంఖ్యగా అనేక ప్రాంతాల్లో అభివృద్ధి చెందింది.

జపమాల మొదట సాదా చెక్క పూసలతో తయారైంది. తరువాత కాలంలో రుద్రాక్ష, తులసి, స్ఫటికం, ముత్యాలు వంటి పదార్థాలతో తయారు చేయడం ప్రారంభమైంది. వివిధ మతాల్లో పూసల సంఖ్య మారినా, జపం కోసం మాల వినియోగం విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఇస్లాంలో సాధారణంగా 99 పూసల తస్బీహ్ ఉంటుంది. క్రైస్తవంలో రోసరీ వాడకం ఉంది. కానీ 108 పూసల జపమాల భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానం పొందింది.

